

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా॥ 06 : 37

సహర్
ఉ॥ 04 : 53

## సత్తుపల్లిలో అధునాతన ఫామాయిల్ ఫ్యాక్టరీ



2వ పేజీలో...


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 31, మార్చి 2024 16 పేజీలు


# భద్రుని కోవెలలో భద్రత ఫట్!



- సెల్‌ఫోన్‌లో చిత్రీకరణ
- సోషల్ మీడియాలో చక్కర్లు
- బీజేపీ ఎంపీ అభ్యర్థి దర్శనం వేళ
- అపచారం అంటున్న రామభక్తులు
- పోలీసు స్టేషన్‌లో టెంపుల్ అధికారులు ఫిర్యాదు
- ఆలయ సిబ్బందికి సైతం మెమోలు జారీ
- బట్టబయలైన భద్రత వైఫల్యం

## మూలవరుల ఫొటో బయటకు

భద్రాచలం, ప్రభాతవార్త :
రామాలయంలో శనివారం అపచారం చోటుచేసుకుంది. అంతరాలయంలో మూలవరుల ఫోటో సెల్‌ఫోన్ చిత్రీకరణ ద్వారా వచ్చింది. సోషల్ మీడియాలో ఈ ఫోటో చక్కర్లు కొట్టింది. గర్భ గుడి ఫోటో చిత్రీకరణ ఇక్కడ నిషేధం. మహబూబాబాద్ పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ఆలయ సందర్శన సందర్భంగా ఈ సన్నివేశం చోటుచేసుకుంది. యాధృశ్చింగా ఈ ఘటన జరిగిందని చెబుతున్నా... ఇది అపచారమే అంటూ రామభక్తులు విస్మయానికి లోనయ్యారు. ఆలయ భద్రతపై మరోమారు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించి ప్రభాతవార్త అందిస్తున్న వివరాలు..

2 లో..

# మళ్లీ మొదలైన గోవుల అక్రమ రవాణా



- పోలీసుల కనుసన్నల్లోనే సాగుతున్న అక్రమ రవాణా..?
- అక్రమ రవాణా అడ్డుకుంటారు...
- విడిచిపెడతారు..
- ఆంతర్యమేమిటి
- అక్రమార్కులకు అండగా నిలుస్తున్న ప్రజా ప్రతినిధులు

భద్రాది కొత్తగూడెం, ప్రతినిధి:
భద్రాచలం మీదుగా గోవులను అక్రమంగా తరలించడం మళ్లీ మొదలైంది....ఇది వరకు గోవద నిషేద చట్టానికి వ్యతిరేకంగా గోవులను అక్రమ తరలింపునకు పాల్పడిన పలువురు అక్రమార్కులను జైలుకు పంపారు. అప్పట్లో "ప్రభాతవార్త" వరుస కథనాలతో కదిలిన పోలీస్ ఉన్నతాధికారులు నిఘాను కట్టుదిట్టం చేసి అక్రమ గో రవాణాకు పాల్పడుతున్న కొందరిని పట్టుకొని కేసులు పెట్టి జైలుకు పంపారు. ఆ తర్వాత ఇప్పటి వరకు భద్రాద్రి ప్రాంతం నుంచి అక్రమంగా గోవులను తరలించే అక్రమార్కులు భయపడి రవాణాను నిలిపివేశారు.కాని ఇటీవల మళ్లీ అక్రమంగా గోవుల తరలింపు మొదలైంది.... ఈ అక్రమార్కులకు కొంతమంది కాసులకు కక్కుర్తి పడే పోలీసులు, ఒక ప్రజా ప్రతినిధి అండదండలు ఉన్నట్లు తెలుస్తోంది.

8వ పేజీలో...

# ఖమ్మం ఎంపీ సీటుపై వీడని.. ఉత్కంఠ!






ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:-
ప్రధాన పార్టీ అయిన కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక సస్పెన్స్‌థ్రిల్లర్‌గా మారింది....జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల బంధువులు సీటుకోసం పోటీపడుతున్న విషయం తెలిసిందే... అయితే తాజాగా ఆ ముగ్గురుగాక కొత్త పేరు తెరమీదకు వచ్చింది...ఇక కారుపార్టీ శ్రేణుల్లో పెద్దగా జోష్ కనిపించడం లేదు... బీజేపీ అభ్యర్థి ఎంపిక కావడంతో ఆ పార్టీ ప్రచారం మొదలైంది... అయితే మొత్తంగా చూసినప్పుడు చైతన్యాల గుమ్మం ఖమ్మం పార్లమెంట్ పరిధిలో ఎన్నికల వేడి ఇంకా పూర్తిగా రాజుకోలేదు..

2వ పేజీలో...

- అమాత్యుల బంధువులుకాకుండా తెరమీదకు కొత్తపేరు
- బిఆర్ఎస్ శ్రేణుల్లో కనిపించని జోష్

# ఆ ఆఫీసర్ పేరు చెబితే .. దడ



- ఉద్యానశాఖలో మొదలైన ఉక్కపోత
- ఓ కీలక రంగంలో అక్రమాలపై ఉక్కుపాదం
- ఈయన్ని బదిలీ చేయించేందుకు కదులుతున్న పావులు
- మంత్రి తుమ్మల వద్ద లాబీయింగ్‌కి యత్నాలు
- ఇలాంటి పప్పులు అక్కడ ఉడుకుతాయా

అశ్వారావుపేట-ప్రభాతవార్త
ఉద్యానశాఖలోని ఓ ప్రస్తుత కీలక అధికారికి నిజాయితీ పరుడనీ పేరుంది. ఏచిన్న అక్రమాన్నీ సహించరు. ఆయన ఈమధ్యనే బదిలీపై వచ్చారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గతంలో పనిచేసినప్పుడు కూడా వీరు వ్యవసాయానికి అందునా ఉద్యానవిభాగానికి సంబంధించిన ఒక కీలక రంగంలో ప్రక్షాళణకు ఉపక్రమించిన సంగతి చాలామందికి గుర్తుండే ఉంటుంది. ఆనాడు ఆయన ప్రభుత్వానికి పెట్టిన నివేదిక వేలాది ఎకరాల్లో విస్తరించిన కీలక విభాగంలోని కొందరు అధికారులకు ఎసరు తెచ్చిపెట్టింది కూడా.

8వ పేజీలో...

# పానుగు చెరువుపై.. ప్రముఖుల కన్ను

- రూ. కోట్లు విలువ చేసే చెరువు భూమిని రక్షించే నాథుడే లేడు
- చెరువు శిఖంలో తనకు పట్టా ఉందంటూ బుకాయిస్తున్న అక్రమార్కులు
- సుమారు 15 ఎకరాలకు నడి చెరువులో ఫెన్సింగ్ వేసిన దుస్థితి
- చెరువు భూములకు పాస్‌పుస్తకాలు ఎలా వచ్చాయి
- ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల సహకారంతోనే కబ్జాలు
- కలెక్టర్ స్పందించాలని కోరుతున్న గ్రామస్తులు

## కబ్జా కోరల్లో పానుగు చెరువు



చింతకాని, ప్రభాతవార్త

8వ పేజీలో...

# భద్రుని కోవెలలో భద్రత ఫట్!

**(మొదటి పేజీ తరువాయి..)**

**-మూలవరుల ఫోటో బయటకు**

మహబూబాబాద్ పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి సీతారాంనాయక్ శనివారం రామాలయాన్ని సందర్శించారు. ఇదే సందర్భంలో ఆయనతో పాటు మరికొంతమంది ఆలయంలోకి ప్రవేశించారు. అయితే అంతరాలయంలో పూజలకు సంబంధించి చిత్రీకరణతో పాటు సీతారాంనాయక్ ఫోటోతో కూడిన ఒక చిత్రం సోషల్ మీడియాలో తెరపైకి వచ్చింది. ఈ ఫోటోకు సంబంధించి పెద్ద రచ్చనే చోటు చేసుకుంది. దీనిపై దేవస్థానం అధికారులు సీసీ కెమెరాలు సైతం పరిశీలించినట్లు తెలిసింది. ఓ వ్యక్తి ఫోటో తీసినట్లుగా గుర్తించిన దేవస్థానం అధికారులు ఈ ఘటనపై భద్రాచలం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. మహబూబాబాద్‌కు చెందిన వ్యక్తి ఈ ఫోటో తీసినట్లుగా భావిస్తున్నారు. అయితే ఆ వ్యక్తి ఎవరన్నది ఇంకా స్పష్టంగా తేలలేదు. పోలీసుల విచారణలో బయటపడనుంది. భద్రాద్రి రామాలయంకు సంబంధించి గర్భగుడి ఫోటోలు తీయడం నేరం. చాలా కాలంగా ఇలా ఫోటోలు తీయనివ్వడం లేదు. దీనికి సంబంధించి యాక్ట్ ఉందా .. లేదా అన్నది తేలాల్సి ఉంది. సెల్‌ఫోన్‌లు భక్తులు ఎవరైనా తీసుకుని వస్తే వాటిని ఆలయ ప్రవేశమార్గంలో ఉన్న కౌంటర్‌లలో డిపాజిట్ చేయాల్సి ఉంది. ఇందుకోసం ప్రత్యేక కౌంటర్‌లే ఏర్పాటు చేశారు. కానీ శనివారం చోటు చేసుకున్న మూలవరుల ఫోటో చిత్రీకరణ విషయంలో సెల్‌ఫోన్ సదరు వ్యక్తి ఎలా గుడిలోకి తీసుకుని వెళ్ళాడన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఎస్పీఎఫ్ సిబ్బంది కానీ, సెక్యూరిటీ గార్డ్ సిబ్బంది కానీ పెద్ద సంఖ్యలోనే రామాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. వీరు ఎందుకు సెల్‌ఫోన్‌లను తనిఖీ చేయలేదన్నది విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వ్యక్తి ఫోటో తీసిన తరువాత ఒక భద్రత సిబ్బంది ఈ విషయాన్ని గుర్తించినప్పటికి అక్కడి నుంచి ఆ వ్యక్తి వెలిపోయినట్లు ప్రచారంలో ఉంది. సంఘటన జరిగిన కొద్ది గంటల తరువాత ఈ ఫోటోసోషల్ మీడియాలోకి వచ్చినంక జరిగిన విషయం తేటతెల్లమైంది. ఇక్కడ భద్రత సిబ్బంది నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రధాన ద్వారం వద్దే సీసీ కెమెరాలు తనిఖీలు నిర్వహిస్తారు. మరి ఎందుకు ఈ సందర్భంగా తనిఖీలు చేయలేదన్నది విమర్శలు వస్తున్నాయి. ఫోటో చిత్రీకరణ యాదృశ్చింగా జరిగినప్పటికి దీనిపై రామభక్తులు తీవ్ర ఆందోళనకు లోనయ్యారు. రామాలయం అంతరాలయానికి సంబంధించి జరిగిన సంఘటనపై ఆలయ అధికారులు సీరియస్‌గానే తీసుకున్నారు.

దీనిపై స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆలయ ఇన్స్‌పెక్టర్‌కు ఇందుకు సంబంధించిన మెమో జారీ చేసినట్లు తెలిసింది. జరిగిన ఘటనపై ప్రభాతవార్త ఆలయ ఈవో రమాదేవిని వివరణ కోరగా ...

అంతరాలయం ఫోటో చిత్రీకరణపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని, టెంపుల్ సిబ్బందికి కూడా మెమోలు జారీ చేశామని పేర్కొన్నారు.

దీనిపై పూర్తి స్థాయి విచారణ జరిగిన తరువాత చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ విషయాన్ని దేవాదాయ శాఖ ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు.

# ఖమ్మం ఎంపీ సీటుపై వీడని ఉత్కంఠ...!!

**(మొదటి పేజీ తరువాయి..)**

రాష్ట్ర రాజకీయ వర్గాల దృష్టిని ఆకర్షిస్తున్న కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ సీటుపై ఇంకా సస్పెన్స్ కొనసాగుతోంది. ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ టిక్కెట్ కోసం జిల్లాకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పోటీపడుతున్నప్పటికి జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు ఎంపీసీటుకోసం శక్తి వంచన లేకుండా ప్రయత న్నం చేస్తున్నారు. ఈ సీటు ఎవ్వరికి కేటాయించాలనే అంశంపై మల్లగుల్లాలు పడుతున్న ఆ పార్టీ అధిష్టానం చివరకు అభ్యర్థి ఎంపిక నిర్ణయాన్ని టిపిసిసికే అప్పజెప్పినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఖమ్మం సీటు విషయంలో ఎప్పటినుంచో ఆశలుపెట్టుకున్న కాంగ్రెస్ నేతలు ఒక ప్రత్యేకమైన పరిస్థితిని ఎదురొ్కంటున్నారు. అదేమంటే ఏ నియోజకవర్గంలోనైనా ఆ నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు ఎంపీ టిక్కెట్‌కోసం ప్రయత్నించాల్సి వచ్చినప్పుడు ఆ జిల్లాకు చెందిన మంత్రిని ప్రసన్నం చేసుకొని ఆ మంత్రి ద్వారా టిక్కెట్ తెచ్చుకునేందుకు ప్రయత్నాలు చేయడం సహజం. అయితే ఖమ్మం విషయంలో ఆయా నాయకులు ఏ మంత్రి ద్వారా కూడా టిక్కెట్ తెచ్చుకొనే అవకాశం లేకుండా పోయింది. ఎందుకంటే ఆ టిక్కెట్ కోసం ఆయా మంత్రులే పోటిపడుతుండటం వల్ల జిల్లా నేతల ఆశలు నేరవేరే అవకాశం లేకుండా పోయింది. ఇది ఇలా ఉంటే జిల్లాకు చెందిన ముగ్గురుమంత్రుల్లో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క సతిమణి మల్లు నందిని, రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ ల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు ప్రసాదరెడ్డి మధ్య టిక్కెట్ కోసం ప్రధాన పోటి నెలకొందని తెలుస్తోంది. ఈ ఇద్దరిలో ఎక్కువ అవకాశాలు ప్రసాదరెడ్డికే ఉంటాయని చర్చ కూడా బలంగా వినిపిస్తోంది. ఇది ఇలా ఉంటే టిక్కెట్ కోసం పోటి పడుతున్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యుగేందర్‌తో సహా ఈ ముగ్గురు కాకుండా మరో కొత్త వ్యక్తి పేరు తాజాగా తెరమీదకు వచ్చింది.

**- తెరమీదకు రఘురామరెడ్డి పేరు-**

కాంగ్రెస్ ఎంపీ టిక్కెట్ కేటాయింపు విషయంలో తాజాగా మాజీ ఎంపీ సురేందర్‌రెడ్డి తనయుడు రఘురామరెడ్డి పేరు చర్చలోకి వచ్చింది. సురేందర్‌రెడ్డి సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీలో వివిధ పదవులు నిర్వహించి కాంగ్రెస్ అభివృద్ధికి విశేష కృషి చేసిన నాయకుడిగా పేరు పొందారు. మాజీ ఎంపీ సురేందర్ రెడ్డి కుమారుడు కూడా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న వ్యక్తి. ఈ కుటుంబం ఆది నుంచి కాంగ్రెస్ పార్టీ కుటుంబం. ముగ్గురు మంత్రుల్లో ఏ ఒక్కరికి ప్రాధాన్యత ఇచ్చిన మిగతా వారు నొచ్చుకునే అవకాశం ఉన్నందున రఘురామరెడ్డికి సీటు కేటాయించనున్నట్లు కొన్ని మాద్యమాల్లో వార్తలు వచ్చాయి. పైగా రఘురామరెడ్డి రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వియ్యంకుడు కావడం కూడా ఈ కేటాయింపులో ప్రాధాన్యత ఉందనే చర్చ జరుగుతోంది. మరో రెండు వారాల్లో ఎన్నికల నోటిఫికేషన్ కూడా వెలువడనుండటంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎంపిక విషయంలో మరింత జాప్యం చేయకపోవచ్చని తెలుస్తోంది. అభ్యర్థి ఎవరనేది ఆ పార్టీ ప్రకటిస్తేనే స్పష్టంగా తెలుస్తోంది. అప్పటి వరకు ఊహగానాల పరంపర సాగుతూనే ఉంటుంది.

**- బిఆర్ఎస్ శ్రేణుల్లో కనిపించని జోష్ -**

అన్ని పార్టీల కంటే ముందుగా బిఆర్ఎస్ తన ఎంపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ నామ నాగేశ్వరరావు పేరును ప్రకటించింది. అయినప్పటికి ఆ పార్టీ శ్రేణుల్లో ఎన్నికల జోష్ అంతగా కనిపించడం లేదు. ప్రధానంగా ఖమ్మం జిల్లాలోని ఆ పార్టీ ముఖ్య నేతల పార్లమెంటరీ స్థాయి సమావేశం జరిగిన తర్వాత ఎన్నికల ప్రచారానికి సంబంధించి చెప్పుకోదగిన స్థాయిలో కార్యక్రమాలు జరగడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దానికి తోడు బిఆర్ఎస్ నుంచి రాష్ట్రంలోని కొన్ని జిల్లాలో ఎంపీ టిక్కెట్ పొంది మళ్లి ఉపసంహరించుకొని కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న ఘటనలు కనిపిస్తున్నాయి. కేసిఆర్ తర్వాత అంతటి స్థానం ఆ పార్టీలో పొందిన నేతలు కూడా కొందరు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు క్యూ కట్టడం వంటి పరిణామాలు, అదే సందర్భంలో నామ తన కుమారుడి వివాహం తర్వాత కూడా ఎన్నికల ప్రచారంలోకి దూసుకుపోవడం లేదనే చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతోంది. వీటన్నింటి దృష్ట్యా ఆ పార్టీలో ఎన్నికల జోష్ తగ్గిందనే ప్రచారానికి ఆస్కారం లభిస్తుంది. ఇది ఇలా ఉంటే మరో ప్రధాన పార్టీ అయిన బిజేపి తన అభ్యర్థిగా తాండ్ర వినోదరావు పేరును ప్రకటించింది. ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా ఖరారైన తర్వాత వినోదరావు ఉమ్మడి ఖమ్మంజిల్లాలో పలు సమావేశాలు ఏర్పాటు చేసి కార్యకర్తల్లో జోష్ నింపే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కాగా ఇటు కాంగ్రెస్ ఇంకా అభ్యర్థిని ఎంపిక చేయకపోవడం అటు బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో వేగం పెంచకపోవడంతో ఖమ్మం పార్లమెంట్ పరిధిలో మొత్తంగా చూసినప్పుడు ఇంకా ఎన్నికల వేడి రాజుకోలేదనే అభిప్రాయాలు పరిశీలకులు వ్యక్తం చేస్తున్నారు.

# సత్తుపల్లిలో అధునాతన ఫామాయిల్ ఫ్యాక్టరీ

**రూ. 220 కోట్లతో ఇంటర్నేషనల్ స్థాయిలో ఫ్యాక్టరీ**

**ప్రభుత్వం ముమ్మర ఏర్పాట్లు**

**గంటకు 30 వేల నుండి 90 వేల టన్నుల సామర్థ్యం**

**ఖమ్మంజిల్లాలో 28,750 ఎకరాల్లో ఫామాయిల్ సాగు**

**సత్తుపల్లి, మార్చి 30, ప్రభాతవార్త:**

మధ్య దళారీ వ్యవస్థ లేకుండా పండిన పంట నేరుగా రైతు అమ్ముకొని సొమ్ము చేసుకునే వాణిజ్య పంటలైన ఫామాయిల్ సాగుపై రైతులు మక్కువ చూపుతున్నారు. ఫామాయిల్ మొక్క నాటిన దగ్గరి నుండి మూడు సంవత్సరాలపాటు మొక్క పెరిగే వరకు ప్రభుత్వం రాయితీపై ఎరువులు అందించడంతో ఈ పంటపై రైతులు శ్రద్ధ చూపిస్తూ సాగు చేస్తున్నారు. మొక్క జొన్న, వేరుశనగ, వర్జినియా తదితర వాణిజ్య పంటలపై వివిధ రకాల తెగుళ్లతో పాటు వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోతే ఆ పంటలకు పెట్టిన పెట్టుబడులు సైతం రాక అప్పుల పాలవడం, దీనికి తోడు ఒకొక్క సారి దొంగలభారిన పడటం లాంటి నష్టాలను రైతులు చవిచూడాల్సి వస్తుంది. అదే ఫామాయిల్ పంట సాగు చేస్తే దీనికి ఏ విధమైన దొంగల భయం కానీ, చీడ పీడల తెగుళ్ల కాని, ప్రకృతి సహకరించదేమోననే భయం లేకుండా రైతు ధైర్యంగా ఈ పంటను అమ్ముకొని సొమ్ము చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించింది. అందుకే రైతులు మిగతా వాణిజ్య పంటలకన్నా ఈ ఫామాయిల్ పంట సాగుపై ఆసక్తి చూపిస్తున్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఫామాయిల్ 28,750 ఎకరాల విస్తీర్ణంలో రైతులు సాగు చేస్తున్నారు. ఇందులో ప్రస్తుతం 15వేల ఎకరాల విస్తీర్ణంలోని భూమిలో పంట అందుబాటులోకి వస్తుందని ఆయిల్‌ఫెడ్ అధికారుల చెబుతున్నాయి.



**రూ. 220 కోట్లతో ఇంటర్నేషనల్ స్థాయిలో ఫ్యాక్టరీ :**

ఖమ్మం జిల్లాలోని వివిధ మండలాల్లో ఫామాయిల్ సాగు చేస్తున్న రైతులు గెలలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అప్పారావుపేట, అశ్వారావుపేటలో నిర్మించిన ఫ్యాక్టరీలకు తీసుకెళ్లడానికి రవాణా భారంగా ఉండటంతో ఈ ప్రాంత రైతుల సౌకర్యార్థం సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలం, కల్లూరుగూడెం గ్రామంలో ప్రభుత్వం నూతనంగా ఫ్యాక్టరీ నిర్మించతలపెట్టింది. ఇప్పటికే రాష్ట్ర ఆయిల్ ఫెడ్ 41 ఎకరాల స్థలాన్ని స్వాధీనం చేసుకొని రూ. 1 కోటితో చుట్టూ ప్రహరీ మరియు పెన్సింగ్‌తో నిర్మించడం జరిగింది. ఈ స్థలాన్ని గత ప్రభుత్వ కాలంలో స్వాధీనం చేసుకొని రెండేళ్లు కావొస్తుంది. ఇట్టి స్థలంలో ప్రభుత్వం రూ. 220 కోట్ల అంచనా వ్యయంతో అధునాతన టెక్నాలజీతో ఇంటర్నేషనల్ స్థాయిలో ఇలాంటి ఫ్యాక్టరీ ఎక్కడా లేని విధంగా నూతనంగా ఫామాయిల్ ఫ్యాక్టరీ నిర్మించేందుకు అయిల్ ఫెడ్ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. రెండు దశల్లో నిర్మించే ఈ ఫ్యాక్టరీ ఒక దశలో రూ. 110 కోట్లు చొప్పున, రెండు దశల్లో రూ. 220 కోట్లతో వెచ్చించే ఈ అధునాత టెక్నాలజీ గల ఫ్యాక్టరీ ప్రపంచంలో ఎక్కడా నిర్మించలేనిది ఇక్కడ నిర్మించ తలపెడుతున్నారు. ఈ ఫ్యాక్టరీలో గంటకు 30 వేల టన్నుల నుండి 90 వేల టన్నుల వరకుఫామాయిల్ గెలలు ఆడే సామర్ధ్యంతో ఉంటుంది. ఇప్పటికే ఈ జిల్లా నుండి ఫామాయిల్ గెలలు 70 వేల టన్నులు దిగుబడులు వస్తున్నాయి. ఇక్కడ ఈ అధునాతన ఫ్యాక్టరీ నిర్మిస్తే ప్రత్యక్షంగా, మరియు పరోక్షంగా దాదాపు 200 మంది వరకు ఉపాధి అవకాశాలు లభించే అవకాశముంది. ఫ్యాక్టరీ నిర్మాణానికి కావాల్సిన డిటైల్ ప్రాజెక్టు రిపోర్టు (డిపిఆర్) జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత అధికారులకు ఆయిల్ ఫెడ్ అధికారులకు అందించడం జరిగిందని తెలిసింది. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్డ్ రావడంతో ఈ ఫ్యాక్టరీ పనులు ప్రారంభించకుండా తాత్కాలికంగా నిలిసిపోవడంతో ఎన్నికల అనంతర జూన్ నెలలో ఫ్యాక్టరీ పనులు



ప్రారంభించడానికి ప్రభుత్వం సిద్దంగా ఉన్నట్లు ఆయిల్‌ఫెడ్ అ ధికారుల ద్వారా తెలిసింది.

**మూడు బోర్లు మంజూరు :**

ఫామాయిల్ ఫ్యాక్టరీ నిర్మించ తలపెట్టిన స్థలంలో ప్రభుత్వం ముందుగా నీటి సౌకర్యం కోసం ప్రభుత్వం మూడు బోర్లను మంజూరు చేసింది. ఇట్టి స్థలంలో శుక్రవారం భోరు వేయడానికి వచ్చిన వాహనాన్ని గ్రామస్థులు కొందరు అడ్డుకోవడం జరిగింది. ఇట్టి స్థలంలో ఫ్యాక్టరీ నిర్మించడానికి వీల్లేదు. ఇందతా గ్రామ కంఠం, కోర్టులో కేసు ఉందని బోరు వేయవద్దని కొందరు ఆయిల్ ఫెడ్ అధికారులను అడ్డుకోవడంతో నీటి కోసం వేసే బోరును తాత్కాలికంగా అధికారులు నిలిపివేశారు. ఇట్టి విషయం గురించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆయల్ ఫెడ్ మేనేజర్ ఆకుల బాలకృష్ణను ప్రభాతవార్త అడగగా, వాస్తవమేనని ఇట్టి భూమిని జిల్లా కలెక్టర్ ఆయిల్ ఫెడ్‌కు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. కొందరు వ్యక్తులు అడ్డుకున్న విషయం ఆయిల్ ఫెడ్ ఎండి. సురేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, అలాగే తమ దగ్గర ఉన్న ఆధారాలతో స్థానిక ఎమ్మెల్యే డా. మట్టా దయానంద్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని బాలకృష్ణ తెలిపారు.

## న్యూ ఇందిరా ప్రియదర్శిని పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు

### - కేఎల్ఆర్ ఆశయ సాధనలో అడుగుల వేస్తాం

పాల్వంచ, మార్చి 30 - ప్రభాతవార్త:







నవభారత్ న్యూ ఇందిరా ప్రియదర్శిని విద్యాలయ తన 20వ వార్షిక దినోత్సవాన్ని జరుపుకుంది. ఎన్ఎండీసీ ఏజీఎం ఎస్.నాగరాజునాయుడు, విద్యాసంస్థల అధినేత్రి నాగమణి, పాటశాల బోర్డు సభ్యులతో సహా పలువురు ప్రముఖులు వార్షిక దినోత్సవ వేడుకలకుహాజరయ్యారు. విద్యార్థులందరినీ, వారి తల్లిదండ్రులను ఆహ్వానించారు. ప్రిన్సిపాల్ ప్రారంభోపన్యాసం చేయడంతో పాటు విశిష్ట అతిథులు దీపాలంకరణ చేయడంతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈసందర్భంగా విద్యార్థులు అందమైన నృత్యాలు, నాటక ప్రదర్శనలతో అలందరినీ అలరించారు. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన అందరికీ వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కేఎల్ఆర్ ఆశయ సాధన కోసం అడుగులు వేస్తామని, ఆయన ఏ ఉద్దేశంతో అయితే విద్యాసంస్థను స్థాపించారో దానిని ముందు తరాల వారికి అందిస్తామని పలువురు అన్నారు.

# అమలుకు నోచుకోని 'బుద్ధిజం కారిడార్' ఏర్పాటు ప్రతిపాదనలు

**-కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చేనా...**
**-రెండు తెలుగు రాష్ట్రాల మధ్యన 'బుద్దిస్ట్ రూట్ సర్క్యూట్' ఏర్పాటయ్యేనా...**
**-తెలంగాణలోని బౌద్ధ క్షేత్రాలకు పర్యాటక మహర్దశ ఎప్పుడో...?**

నేలకొండపల్లి, మార్చి 30 ప్రభాతవార్త:

'బుద్ధిజం కారిడార్' ఏర్పాటు ప్రతిపాదనలు నేటికి అమలుకు నోచుకోలేదు. దాదాపు ఆరేడేళ్ళకు పై బడుతున్నా 'బుద్ధిజం కారిడార్' ప్రతిపాదనల ఫైళ్ళు కేంద్ర ప్రభుత్వం వద్దనే పెండింగ్‌లో నిల్చి పోయాయి. అసలు బుద్ధిజం కారిడార్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం







సుముఖంగా ఉందా లేదా అనే అనుమానాలు గట్టిగా తలెత్తుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బుద్ధిజం ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. ఇందు కోసం బుద్ధవనం ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేసింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని బుద్ధిజంకు సంభందించి అన్ని ప్రాచీన బౌద్ధ క్షేత్రాలను అభివృద్ధి చేసి పర్యాటక ప్రదేశాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అప్పట్లో సన్నాహలు చేసింది. దీంతో బౌద్ధ క్షేత్రాలకు పర్యాటకంగా మహర్దశ చేకూరనున్నదని అందరూ భావించారు. బుద్ధవనం ప్రాజెక్ట్‌లో భాగంగా అప్పటి ప్రభుత్వం పర్యాటకశాఖ ద్వారా ప్రత్యేకంగా ప్రణాళికలు సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వంకు పంపినట్లు సమాచారం. ఈ మేరకు రూపొందించి పంపిన ప్రతిపాదనలలో హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతి వరకు గల అతి ప్రాచీన బౌద్ధ క్షేత్రాలను కల్పుకుని 'బుద్ధిజం కారిడార్' గా ఏర్పాటు చేసి పర్యాటకులు సందర్శించే విధంగా 'పర్యాటక టూర్ ప్రోగ్రామ్'ను టూరిజంశాఖ సిద్ధం చేసింది. ఇందు కోసం అప్పట్లో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. తెలంగాణ రాష్ట్రాన్ని సందర్శించే దేశ, విదేశ పర్యాటకులను విశేషంగా ఆకర్షించే విధంగా ఈ 'బుద్దిస్ట్ రూట్



సర్క్యూట్'ను రూపొందించినట్లు సమాచారం. పర్యాటకుల సందర్శనార్థం రెండు తెలుగు రాష్ట్రాలలోని బుద్ధిజం ప్రాంతాలను కల్పుతూ కారిడార్‌గా చేసి 'పర్యాటక టూర్ సర్క్యూట్'ను ఏర్పాటు చేసి ప్రత్యేకంగా టూరిజం ప్యాకేజీని తయారు చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేసి పంపారు. ఈ మేరకు రాష్ట్ర పురావస్తుశాఖ, పర్యాటకశాఖ అధికారులు ప్రతిపాదనలు చేసి పంపినట్లు తెల్సింది. క్రీ.శ 2వ శతాబ్దంలో బుద్ధుడు నిర్యాణం చెందిన తర్వాత ఆయన శరీర అవశేషాలను ఉంచి బౌద్ధమత ప్రచారం కోసం అశోకచక్రవర్తి 8 ప్రధాన బౌద్ధ స్థూపాలను నిర్మించాడని బౌద్ధ గ్రంథాల ద్వారా తెలుస్తోంది. అయితే, అప్పట్లో బుద్ధిడి అవశేషాలను ప్రతిష్టించేందుకు మళ్ళీ అనేక కొత్త బౌద్ధ స్థూపాలను నిర్మించినట్లు తెలుస్తోంది. ఈ కాలంలోనే రెండు తెలుగు రాష్ట్రాల పరిధిలో గల



అమరావతితో పాటు మొత్తం 14 బౌద్ధయిజం ప్రాంతాలు వెలిసినట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయి. వాటిలో రెండు తెలుగు రాష్ట్రాలలోని నాగార్జునకొండ, బాదంకృతి,కొండాపూర్, ఘంటసాల, నేలకొండపల్లి, భట్టిప్రోలు, చందవరం, గుంటుపల్లి, జగ్గయ్యపేట, ఫణిగిరి, శంకారం, బాలకొండ, మందమర్రి, శాలిహుండ, రామతీర్థం బౌద్ధారామాలు ఉన్నాయి. అలాంటి బుద్ధ ప్రాంతాలు కాలక్రమేణచరిత్రగర్భంలో కల్సి పోతున్నాయి.వాటిని మళ్ళీ పునరుద్దరించి పర్యాటకంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం రెండు తెలుగు రాష్ట్రాల పైన ఎంతో ఉన్నది. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలోని అతి ప్రాచీన బుద్ధిజం ప్రాంతాలను రాష్ట్ర ప్రభుత్వం పర్యాటకంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో ఈ 'బుద్దిస్ట్ సర్క్యూట్' కోసం పర్యాటకశాఖ, పురావస్తు శాఖలు ఎంతో శ్రమించాయి. విదేశీ బౌద్ధ పర్యాటకులను ఆకర్షించేందుకు రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ గత 2017 జనవరి నెల 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు దాదాపు 14 దేశాలకు చెందిన విదేశీ జర్నలిస్టులు, టూర్ ఆపరేటర్‌లు, రచయితలు, బౌద్ధమత ప్రతినిధులను తెలంగాణ రాష్ట్రం లోని వివిద బుద్ధయిజం ప్రాంతాలను సందర్శించేందుకు ఆహ్వానించింది. వాటిలో థాయిలాండ్, సింగపూర్, యునైటెడ్ కింగ్‌డమ్స్, జెర్మనీ, ఇటలీ, నెదర్‌లాండ్స్, తైవాన్, ఆస్ట్రేలియా, జపాన్, సిక్స్, లోస్, మలేషియా తదితర దేశాల బౌద్ధ ప్రతినిధులు ఉన్నారు. ఆమేరకు బౌద్ధ ప్రతినిధులు ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలోని దక్షిణ భారత దేశంలోనే అతి పెద్దదైన బౌద్ధ స్థూపంను సందర్శించి భక్తితో ప్రార్ధనలు చేయటం ఇందుకు నిదర్శనం. సదరు బౌద్ధ ప్రతినిధులు తెలంగాణాలోని వివిద జిల్లాలలో నాలుగు రోజులు పర్యటించడం గమనార్హం. అంతేకాక, అదే ఫిబ్రవరి 23, 24వ తేదీలలో హైదరాబాద్‌లో జరుగనున్న అంతర్జాతీయ బౌద్ధ వారసత్వ వారోత్సవాల 'లోగో'లో దాదాపు 32 ఏళ్ళ క్రితం నేలకొండపల్లి గ్రామంలోని కత్తువ వాగు నందు స్దానిక జాలరి లక్కం వీరస్వామి చేపలవేట సాగిస్తుండగా లభించిన అతి ప్రాచీన పంచలోహ బుద్ధ విగ్రహంకు స్దానం లభించటం ఈ ప్రాంతంలోని బుద్ధయిజం చరిత్ర ఇక్కడ ఉన్నదన్న ఆనవాళ్ళకు అద్దంపడుతోంది. దూళికట్టలో లభించిన బుద్ధుని వెనకాల ఉన్న నాగమ్ముచులింద, నేలకొండపల్లిలో లభించిన అతి ప్రాచీన పంచలోహ బుద్ధ విగ్రహం, ఫణిగిరిలో లభించిన ఆర్చ్‌లను ఈ 'లోగో'లో పొందుపర్చాటం గమనార్హం. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం జాప్యం చేయకుండా 'బుద్ధిజం కారిడార్'ను అమలు చేస్తే నేలకొండపల్లి ప్రాంతం పర్యాటకంగా ఎంతో అభివృద్ధి చెందే అవకాశాలు మెండుగా ఉన్నాయని బుద్దిస్టులు, గ్రామప్రజలు కోరుతున్నారు.

## నేరాలు-దారుణాలు

### అక్రమ గో రవాణా చేస్తున్న డిసిఎం వ్యాన్ సీజ్

పెనుబల్లి రూరల్, మార్చి 30, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి హైద్రాబాద్‌లోని ఎర్రగడ్డ ఏరియాకు అక్రమంగా గో రవాణా చేస్తున్న డిసిఎం ఐచర్ వ్యాన్‌ను శనివారం వియం.బంజర్ రింగ్ సెంటర్ నందు ఎస్సై వెంకటేష్ తన సిబ్బందితో కలిసి పట్టుకుని వాహనాన్ని తనిఖీ చేశారు. వ్యాన్‌లో అక్రమంగా తరలిస్తున్న 11 ఆవులు, 29 గిత్త దూడలు మొత్తం 40 శాల్తీలను పంచనామా నిర్వహించి, వాటిని పాల్వంచలోని అన్నపూర్ణ గో సంరక్షణ సమితికి తగు రక్షణ నిమిత్తం అప్పగించారు. తరలిస్తున్న మరాఠీ శ్రీను, హసనాబాద్ బాలకృష్ణలతో పాటు డిసిఎం వ్యాన్‌ను సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### విద్యుత్ షాక్‌కు గురై వ్యక్తి మృతి

పెనుబల్లి, మార్చి 30, ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం పెనుబల్లి మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని కుప్పెనకుంట్ల గ్రామానికి చెందిన వల్లపరపు రవి (44) తన ఇంట్లో వేలాడుతున్న కరెంట్ తీగలకు ప్రమాదవశాత్తు తాకడంతో విద్యుత్‌షాక్‌కు గురై కింద పడిపోగా కుటుంబ సభ్యులు హుటాహుటిన హాస్పటల్‌కు తరలించే క్రమంలో రవి మృతిచెందాడు. వియం. బంజర్ పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### మాజీ ఎంపీటీసీ వీరనాగులు మృతి

కామేపల్లి, మార్చి 30 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సతాకోటి వీరనాగులు యాదవ్ శనివారం మృతి చెందారు. అందుకు సంబంధించిన వివరాలు బాధిత కుటుంబీకులు,గ్రామస్తుల కధనం మేరకు ఇలా ఉన్నాయి. వీరనాగులు గత కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ గుండె సంబంధిత వ్యాధితో మృతి చెందారు. వారి భౌతికఖాయాన్ని డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. వీరనాగులు యాదవ్ మరణం తనకు వ్యక్తిగతంగా తీరని లోటని నేను చేసే కార్యక్రమాలలో అనేకసార్లు సలహా ఇచ్చి తోడ్పాటు అందించిన వ్యక్తిగానే కాకుండా ముచ్చర్ల గ్రామ ప్రజలందరికీ రాజకీయ పక్షపాతం లేకుండా గ్రామాన్ని అభివృద్ధి చేశారని అందరికి తీరని శోకసముద్రం మిగిల్చారని గద్గద స్వరంతో ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అదే విధంగా వీరనాగులు మృతి పట్ల మాజీ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, మాజీ సొసైటీ చైర్మెన్ తీర్థాలచిదంబరరావు, గ్రామస్తులు, సిపిఐ జిల్లా నాయకులు ఏపూరి బ్రహ్మం, మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు బోడేపూడి విఠల్‌రావు తదితరులుతీవ్ర సంతాపంను వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబీకులు, బంధువులు, అభిమానులు, పార్టీ శ్రేణులు వీరనాగులు మృతదేహానికి కన్నీటితో అంత్యక్రియలు నిర్వహించారు.

### వంశీ ఆకస్మిక మరణం అత్యంత బాధాకరం

### - మాజీ మంత్రి సంభాని

కల్లూరు, మార్చి 30, ప్రభాతవార్త



కల్లూరు పట్టణానికి చెందిన కొదమసింహం వంశీ శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో ఆకస్మిక మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ ఫోన్‌లో కుటుంబ సభ్యులను పరామర్శించారు. వంశీ ఆకస్మిక మరణం అత్యంత బాధాకరమని అన్నారు. సంతాపం తెలిపిన వారిలో బైరెడ్డి మనోహర్‌రెడ్డి, పెద్దబోయిన దుర్గా ప్రసాద్, ఎంపిటిసి కొండూరు కిరణ్ కుమార్, పోతురాజు నరేంద్ర, సమ్మయ్య, వార్డు సభ్యులు అఫ్రోజ్, సమీర్, ఇతర నాయకులు ఉన్నారు.




## రాష్ట్ర స్థాయి జిజ్ఞాస పోటీలకు ఆరు విభాగాలు ఎన్నిక

భద్రాచలంటౌన్ ప్రభాతవార్త:



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం నుండి రాష్ట్ర స్థాయిలో జరిగే జిజ్ఞాస పోటీలకు ఆరు విభాగాలు(తెలుగు, హిస్టరీ, ఎకనామిక్స్, బోటనీ, జువాలజీ, కంప్యూటర్) నుండి ఎంపిక కాబడినవి. రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీలు ఏప్రిల్ 2,3,4 తేదీలలో హైదరాబాద్ జరుగుతున్న సందర్భంగా పోటీలలో పాల్గొనే విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ కే.జాన్‌మిల్టన్ ఆశీర్వదించి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ భద్రయ్య, సూపర్వైజర్ ఎస్.శ్యామ్‌ప్రసాద్, కామేశ్వరరావు, డాక్టర్ శ్రీను, రాంబాబు, వేణుకృష్ణ, కల్పన, ఎంపికైన విద్యార్థులు పాల్గొన్నారు. కాకతీయ యూనివర్సిటీ పరిధిలో భద్రాచలం కళాశాలకు గర్వకారణం, ఈ సందర్భంగా కళాశాలలో సంతోష సంబరాలు మిన్నంటినాయి.

## కరెంట్ షాక్ తగిలి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



మండల పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో ఓ వ్యక్తి ఇంట్లో కరెంట్ షాక్ తగిలి చనిపోయిన సంఘటన చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి మృతుడి కుమారుడు చెంచలపు శ్రీకాంత్ తెలిపిన వివరాలు ప్రకారం శనివారం మధ్యాహ్నం 1 గంట సమయంలో తన ఇంటోలన తన తండ్రి చంచలపు వెంకటేశ్వర్లు(48) కరెంట్ పని చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి తీవ్ర గాయాలు కావడంతో ప్రథమ చికిత్స నిమిత్తం దగ్గరలోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందారని వైద్యులు తెలిపారు. ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనపై ఎవరిపై అనుమానం లేదని ప్రమాదవశాత్తు జరిగిందని తెలిపారు. సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. పోలీసులు మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలకు మృతదేహాన్ని తరలించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## మహనీయుల జయంతి ఉత్సవాల కరపత్రం విడుదల

భద్రాచలంటౌన్ ప్రభాతవార్త:



స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో శనివారం మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాల విడుదల కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ నిర్వాహకులు ముద్దా పిచ్చయ్య, గురుజాల వెంకటేశ్వర్లు, అలవాల రాజా పెరియర్‌లు మాట్లాడుతూ.. మహనీయుల జయంతి కార్యక్రమాలకు సామాజిక ఉద్యమ, ప్రజా ఉద్యమ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, విద్యార్థులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనమైన నివాళులర్పించాలని పిలుపునిచ్చారు. కొమ్మగిరి వెంకటేశ్వర్లు, ఇసంపల్లి ముత్యం, కోటమర్తి వెంకటేశ్వర్లు, వలదాసి వెంకట నర్సమ్మ, పీడియాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుక కరపత్రం విడుదల

భద్రాచలంటౌన్ ప్రభాతవార్త:



ఏజెన్సీ ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 14న నిర్వహించే అంబేద్కర్ 133వ జయంతి కార్యక్రమ కరపత్రాలను స్థానిక భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా ఆయన స్వగృహంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏజెన్సీ ప్రజా సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కనకం శ్రీమన్నారాయణ మాట్లాడుతూ.. అంబేద్కర్ సెంటర్ ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు హాజరవుతున్నట్లు తెలిపారు. కరపత్రం విడుదల కార్యక్రమంలో గొల్లపల్లి నాగరాజు, కోటుమర్తి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## వలస గ్రామం మానుగట్టను సందర్శించిన మండల అధికారులు

**-తాగునీటి ఎద్దడి నివారణ చర్యలు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::



ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు దుమ్ముగూడెం మండలంలోని వలస గొత్తికోయ గ్రామమైన మానుగట్ట గ్రామాన్ని దుమ్ముగూడెం ఎంపీడీవో ఈదయ్య ఎంపీవో ముత్యాలరావు పలువురు అధికారులు శనివారం సందర్శించారు. వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు ఉండకుండా నివారించేందుకు ఈ వలస గొత్తికోయ గ్రామాన్ని వారు సందర్శించి గ్రామంలో త్రాగునీటి పరిస్థితులను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు గ్రామంలో మరొక మంచినీటి బోరు కావాలని అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళగా ఇంకో మంచినీటి బోరు వేయుటకు చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ప్రస్తుతం త్రాగునీటికి ఎటువంటి ఇబ్బంది లేదని ఈ సందర్భంగా అధికారులు దృష్టికి గ్రామస్తులు తీసుకుని వెళ్ళారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఇంట్రా డిప్యూటీ ఈఈ శ్రీనివాసరావు, గ్రామపంచాయతీ కార్యదర్శి సర్వేశ్వరరావు, పలువురు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో మార్పులపై సిబ్బందికి అవగాహన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::

మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో కొత్తగా వ్చన మార్పులపై సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని దుమ్ముగూడెం మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించారు. దుమ్ముగూడెం ఎంపీడీవో ఈదయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి పలువురు గ్రామపంచాయతీ కార్యదర్శులు, నేట్స్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ... ఉపాధి హామీ పథకంలో రోజు వారీ కూలీ రూ.300లకు ప్రభుత్వం పెంచిందని రోజుకు రూ.300లు కూలీలకు చెల్లించాలంటే ఎంత పని చేయాలి అనే వివరాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. దుమ్ముగూడెం మండలంలోని 37 గ్రామపంచాయతీలకు సంబంధింన ఈజీఎస్ సిబ్బంది ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీవో ముత్యాలరావు, ఏపీవో సుకన్య, ఈసీలు సందీప్, హరినాథ్, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, నేట్‌లు తదితరులు పాల్గొన్నారు.



## పెద్దబండిరేవు గ్రామపటేల్ మృతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::



దుమ్ముగూడెం మండల పరిధిలోని పెద్దబండిరేవు గ్రామానికి చెందిన గ్రామపటేల్, పూజారి పూనెం బాబురావు (74) అనారోగ్యంతో మృతిచెందాడు. తెలుగుదేశం పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు కొమురం దామోదర్‌రావు, పలువురు నాయకులు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొమురం దామోదర్‌రావు మాట్లాడుతూ .. 1970 –1990 సంవత్సరాలలో కమ్యూనిస్టు ఉద్యమంలో వ్యవసాయ కూలీ పోరాటాల్లో మృతుడు బాబురావు కీలక పాత్ర పోషించారని, వ్యవసాయ కూలీ రేట్లు పెంచే విధంగా ఆందోళనలు, ఉద్యమాలు చేపట్టాడని, తునికాకు కార్మికులకు తునికాకు రేట్లు పెంచే విధంగా ఉద్యమ చరిత్ర ఉన్న నాయకుడు అని గ్రామానికి పటేల్‌గా వ్యవహరించిన పూనెం బాబురావు మృతి ఆదివాసీ కార్మికులకు, వ్యవసాయ కూలీలకు తీరని లోటని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు.

## గ్రామస్తుల అనుమతి లేకుండా ఇసుక ర్యాంపు ప్రారంభించొద్దు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోతే గ్రామంలో రెండోసారి ఇసుక ర్యాంపు ప్రారంభం చేస్తున్నారా సమాచారం తెలియడంతో కొంతమంది గ్రామస్తులు ఓ ప్రకటన విడుదల చేశారు. గ్రామస్తులకు సొసైటీ సభ్యులకు తెలియకుండా ప్రారంభం చేస్తే ఒకప్పుకోమని ఆందోళన చేపడతామని తెలిపారు. ఇసుక ర్యాంపు నిధులు గ్రామస్తులకు సొసైటీ సభ్యులకు ఉపయోగపడాలని అన్నారు. ర్యాంపు గ్రామస్తులు ఆధ్వర్యంలోనే నడవాలని, లేనిపక్షంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామని హెచ్చరించారు.

## అమ్మవారికి వెండి శటగోపాణి వితరణ

కార్పొరేషన్, మార్చి30, ప్రభాతవార్త:-



అంకమ్మతల్లి విగ్రహా పున:ప్రతిష్ట కార్యక్రమం పురస్కరిం చుకొని శనివారం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు.ఈ సందర్భంగా 6వడివిజన్ కార్పొరేటర్‌నాగండ్ల కోటేశ్వరరావు కుటుంబ సభ్యులు అమ్మవారికి పావుకేజి వెండి శట గోపాణి తయారుచేయించి బహుకరించారు.ఆలయ కమిటి వారికి విగ్రహా ప్రతిష్ట ప్రధాన అర్చకులు రామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి దాతలను హాజరైన వారిని అభినందించారు.

## ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల

ఖమ్మం,మార్చి30, ప్రభాతవార్త:-

ప్రభుత్వ వైద్య కళాశాల ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌ను జారి చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలు ప్రొఫెసర్ 6, ఆసోసియేట్ ప్రొఫెసర్ 13, అసిస్టెంట్ ప్రొఫెసర్ 6, సినియర్ రెసిడెంట్ 18 ఖాళీగా పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.ఇంటర్వ్యూ పద్ధతిన ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.సెలక్షన్ కమిటి ఆధ్వర్యంలో ఎంపిక జరుగుతుందని తెలిపారు.ఏప్రిల్ 3న ఇంటర్వ్యూలు ప్రభుత్వ మెడికల్ కళాశాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

# పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

## పల్లెల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలి-విద్యార్థులకు డిజిటల్ క్లాసులు చేపట్టాలి

### మండలంలో కలెక్టర్ గౌతమ్ సుడిగాలి పర్యటన

*చింతకాని, మార్చి 30, ప్రభాతవార్త*

పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలని దానిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. మండల పరిధిలోని గాంధీనగర్, జగన్నాధపురం, తిరుమలాపురం, నరసింహాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అదేవిధంగా మత్కేపల్లి, లచ్చగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సందర్శించి పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, రన్నింగ్





వాటర్‌తో టాయిలెట్ తదితర అన్ని మౌలిక సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కాంపౌండ్ వాళ్ల లేని పోలింగ్ కేంద్రాల పాఠశాలలకు కాంపౌండ్ వాల్ వెంటనే ఏర్పాటు చేయాలని కాంపౌండ్ వాల్‌ఎత్తు పెంపు అవసరం ఉన్న చోట పెంపునకు చర్యలు తీసుకోవాలన్నారు. ఒకే లొకేషన్‌లో ఒకటికి మించి ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు ఉన్న చోట క్యూ రద్దీ, భద్రత సమస్యలు తలెత్తకుండా వేర్వేరు బ్లాక్‌లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రం లోపల ఫ్యాన్లు, లైట్లు ఉండేలా కేంద్రం వెలుపల వెలుతురు ఉండేలా లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఓటర్లకు పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. అంతేకాకుండా గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. తాగునీటి సరఫరాపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ప్రస్తుతం తాగునీటి సరఫరా బోర్లు, ఓపెన్ బావులు, నీటి వనరుల గురించి అడిగి తెలుసుకున్నారు. తాగునీటి విషయమై కొత్తబోర్లు, పైపులైన్లు, మోటార్ల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలన్నారు. తాగునీటి సరఫరాలో వచ్చే చిన్న,చిన్న సమస్యలను ఎప్పటికపుడు పరిష్కరించాలన్నారు. బోరుబావులు, పాత తాగునీటి వనరులు పునరుద్దరించాలన్నారు. తాగునీటిపై అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలన్నారు. అదేవిధంగా విద్యార్థులకు డిజిటల్ క్లాసులు చేపట్టాలని పాఠశాలలకు సరఫరా చేసిన ఐఎస్‌పిలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. నామవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులకు చేపడుతున్న డిజిటల్ తరగతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు మూడు కస్తూరి బాయి బాలికల విద్యాలయాలకు ఆరు చొప్పున ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఒకటి చొప్పున ఐఎప్పిలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు బోధన డిజిటల్ తరగతుల ద్వారా సులభంగా



అర్థమవుతుందని తెలిపారు. అంతకు ముందు పందిళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసి పరిసరాలను పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు తనిఖీ చేశారు. పరీక్షలకు సంబంధించి జవాబు పత్రాలు రవాణా పక్బందీగా చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ ఈ చంద్రమౌలి, ఖమ్మం ఆర్‌డిఓ జి.గణేష్, తహసీల్దార్ అనంతుల రమేష్, ఎంపిడిఓ ఆర్ రామయ్య, ఎంపిఓ మల్లెల రవీంద్ర ప్రసాద్, వ్యవసాయ అధికారి పల్లెల నాగయ్య, ఆయా గ్రామాల అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

### లక్ష్మిని ఆశీర్వదించిన సిపిఐ నాయకుడు బాగం



*బోనకల్, మార్చి 30, ప్రభాతవార్త*

మండలంలోని గోవిందాపురం (ఎల్) గ్రామానికి చెందిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, సిపిఐ సీనియర్ పాత్రికేయులు తమ్మారపు బ్రహ్మయ్య ద్వితీయ కుమార్తె లక్ష్మి వివాహాన్ని సాయిబాబా కళ్యాణ మండపంలో శనివారం నిర్వహించారు. ఈ వివాహానికి ముఖ్యఅతిథులుగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సహాయ కార్యదర్శులు జక్కుల రామారావు, ఆకెన పవన్, మండల నాయకులు తమ్మారపు వెంకటేశ్వర్లు, ఎఐవైఎఫ్ తమ్మారపు భార్గవ్, జక్కుల నిఖిల్, ఎఐఎస్ఎఫ్ నాయకులు యంగల ఉజ్వల, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

### పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలి



*మధిరరూరల్, మార్చి 30, ప్రభాతవార్త:*

ఏరియా ఆసుపత్రిలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు జీవో నెం: 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు బెజవాడ రవిబాబు కాంట్రాక్టర్, అధికారులను డిమాండ్ చేశారు. శనివారం ఏరియా హస్పటల్‌ను ఎఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు చెరుకూరి వెంకటేశ్వరరావుతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలకు రూ.12వేలు చెల్లించాల్సి ఉన్న కేవలం రూ.8వేలు మాత్రమే చెల్లిస్తున్నట్లు ఆయన దృష్టికి వచ్చిందని తెలిపారు. జీతం కూడా 8 నెలల నుంచి కాంట్రాక్టర్ చెల్లించడం లేదన్నారు. వాస్తవానికి రాష్ట్రంలోని ఏ ఏరియా హస్పటల్‌లో పని చేసే పారిశుద్య కార్మికులకైన రూ.15వేలు వేతనం ఇవ్వాలని అందులో పీఎఫ్ ఈఎస్ఐ కట్టింగ్స్ రూ.3000లు పోగా మిగిలిన రూ.12వేలు జీతాన్నిచేతికి ఇవ్వాల్సి ఉందన్నారు. కాంట్రాక్టర్ చేతివాటం చూపించి మధిరలో పని చేసే పారిశుద్య కార్మికులకు రూ.8వేలు ఇవ్వడంబాధాకరమన్నారు. త్వరలో ఈ సమస్యలపై ఎఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పారిశుద్య కార్మికులు రాజు, మోహన్‌కుమార్, సతీష్, యామిని, సువాసిని, ఫణీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

### అన్నదాన మహాదానం

*పెద్దవూర, మార్చి 30 ప్రభాతవార్త:*

అన్నదానం మహాదానం అనే ఉద్దేశ్యంతో నాగార్జునసాగర్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి శ్రీమతి కంకణాల నివేదితరెడ్డి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం చింతపల్లితండా గ్రామానికి చెందిన జటావత్ అమాలి మరణించడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న నివేదితరెడ్డి ఎస్ఎస్ఆర్ ఫౌండేషన్ ద్వారా అక్కడికి వచ్చిన వారికి భోజనం పంపించారు.

### విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి



*చింతకాని, మార్చి 30, ప్రభాతవార్త*

విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని నాగులవంచ శ్రీ ఆదర్శ హైస్కూల్ కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ అన్నారు. పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమాశం శనివారం నిర్వహించారు. పదో తరగతి అనంతరం విద్యార్థులు అందరూ ఉన్నతంగా రాణించాలని సూచించారు. విద్యార్థులు ఉన్నతంగా ఎదిగి పాఠశాలకు, తల్లిదండ్రులకు, మంచిపేరు తేవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు బొల్ల గోపిచంద్, రేణుక, శ్రీనివాస్, భీమల్, నాగేశ్వరరావు, వినీల, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

### ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

*ఆత్మకూర్(ఎస్),30మార్చి,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని పాతర్లపహాడ్ గ్రామంలో శనివారం పశువులకు ఉచితంగా సామూహిక గాలికుంటువ్యాధి నివారణ టీకాలు వేశారు.ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ కుమారస్వామి ఆకస్మిక తనిఖీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి పశు పోషకులు,రైతు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి టీకాలు వేయించి పశువులను కాపాడాలని కోరారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్



*తుంగతుర్తి, మార్చి 30 ప్రభాతవార్త:*

తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన బీఆర్ఎస్వీ తుంగతుర్తి మండల అధ్యక్షులు రచ్చ నవీన్ - భావన వివాహం మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో శనివారం జరిగిన శుభకార్యంలో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిషోర్‌కుమార్ జిల్లా పరిషత్ చైర్మన్ గుజ్జ దీపిక యుగంధర్‌రావు, స్థానిక డీజేఎఫ్ మండల జర్నలిస్టులు పాల్గొని నూతన వధూవరులను అశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ డీసీఎంఎస్ డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, జిల్లా నాయకులు ఎస్‌కె.రజాక్, మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, నాగారం మండల అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, గుండగాని రాములుగౌడ్, మహిళ్యా మండల కమిటీ అధ్యక్షురాలు తునికి లక్ష్మి, గోపగాని రమేష్, వెంపటి గ్రామశాఖ అధ్యక్షులు దేశబోయిన హరీష్ యాదవ్, మల్లెపాక రవికుమార్, వెంకటేష్, పుల్లూరు పరుశరాములు, డీజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు కొండగడుపుల ఎల్లయ్య, మండల అధ్యక్షుడు గుండగాని రాము, కోశాధికారి ఇరుగు సైదులు, తడకమళ్ల రమేష్, సైదులు, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్షలు



చంద్రుగొండ, మార్చి 30 - ప్రభాతవార్త:
ఈ నెల 18వ తేదీన ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. చంద్రుగొండ మండల వ్యాప్తంగా 286 మంది విద్యార్థులకు గాను ఒక్కరు ఇద్దరు మినహాయించి పరీక్షలకు 99 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వదనద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై మాచినేని రవి పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. సిబ్బందితో ప్రత్యేక బందో బస్తు నిర్వహించారు. వైద్యశాఖ అధికారులు పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. పంచాయతీ అధికారులు, విద్యార్థులకు మంచినీటి ఇబ్బందులు లేకుండా చూశారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.

## ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్షలు





కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 30 - ప్రభాతవార్త:



ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు శనివారంతో ప్రశాంతంగా ముగిశాయి. చివరిరోజు సాంఘిక శాస్త్రం పరీక్ష కేంద్రాలను జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరచారీ సందర్శించి పరిశీలించారు. రెగ్యులర్ విద్యార్థులు 14,341 మందికి గాను 12,281 మంది విద్యార్థులు హాజరయ్యారు. 52 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. డీఈవో 5 సెంటర్లను, ఫ్లైయింగ్ స్క్వాడ్ 27 కేంద్రాలను, జిల్లా పరిశీలకులు 5 కేంద్రాలను సందర్శించారు. ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని అన్నారు. ప్రైవేట్ విద్యార్థులు 58 మందికి గాను 48 మంది హాజరయ్యారు. 10 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.

## వీకే7 ఆఫీస్ సూపరింటెండెంట్‌కు పదవీ విరమణ సన్మానం



కొత్తగూడెం, మార్చి 30 - ప్రభాతవార్త:
సింగరేని కొత్తగూడెం ఏరియా 7 ఇంక్లైన్‌లో 36 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన ఆఫీస్ సూపరింటెండెంట్ యుగంధర్‌ను వీకే7 మేనేజర్ అభిలాష్ ఆధ్వర్యంలో సన్మానించి వీడ్కోలు పలికారు. ఏరియా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని యుగంధర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోదావరి శ్రీనివాస్, హిమాన్షు, సురేషన, డేవీడ్ అనీల్, రాందాస్, రంజిత్, బుడిగ రాజేశ్వరరావు, గడ్డం వెంకన్న, రవీందర్, రాజయ్య, కోటేశ్వరరావు, సదానందం, పూర్ణ, బషీర్, నాయకులు పాల్గొన్నారు.

## గతుకుల రోడ్లపై సుఖమైన ప్రయాణానికి ఎంఆర్ఎఫ్ టైర్లు



చుంచుపల్లి, మార్చి 30 - ప్రభాతవార్త:
గతుకుల రోడ్లపై సుఖమైన ప్రయాణానికి ఎంఆర్ఎఫన టైర్లు ఎంతగానో దోహదపడతాయని ఎంఆర్ఎఫ్ టైర్స్ డీజీఎం ప్రతాప్ వర్మ అన్నారు. చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలో ఎంఆర్ఎఫ్ టీఎన్ఎస్ ప్రాంచైజి ముఖ్య అతిథులుగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి శనివారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రతాప్‌వర్మ మాట్లాడుతూ... ఎంఆర్ఎఫ్ టైర్లను భారతదేశ ప్రజలు ఎంతగానో ఆదరిస్తూ వస్తున్నారని అన్నారు. ఎంఆర్ఎఫ్ టైర్స్ వాడటం వల్ల వాహనానికి చకనకటి బ్యాలెన్స్‌తో పాటు ఎక్కువ కాలం మన్నిక వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మారుతి టైర్స్ యాజమాన్య భాగస్వాములైన కృష్ణ, పుల్లయ్యలు పాల్గొన్నారు.

## పల్లె లక్ష్మణ్‌గౌడ్ వెంటే మేమంతా ఉంటాం



కొత్తగూడెం, మార్చి 30 - ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం వ్యవస్థాపకుడు పల్లె లక్ష్మణన గౌడ్ వెంటే మేమంతా ఉంటామని జిల్లా గౌడ సంఘం ప్రతినిధులు తెల్చి చెప్పారు. 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో పీసీసీ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ హైదరాబాద్ లోక్‌సభ అభ్యర్థిగా పోటీ చేసి గౌడజాతి అభ్యున్నతి కోసం కులవృత్తిని కాపాడేందుకు గత ప్రభుత్వంలో బీఆర్ఎస్‌లో చేరి పది సంవత్సరాలు పదవి ఆశించకుండా మనకోసమే పనిచేశారని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయనకు మన సపోర్టు ఎల్లప్పుడు ఉంటుందని జిల్లా నాయకులు చెప్పారు. ఈ నేపద్యంలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన ఆయనకు జిల్లా నాయకులు బండి రాజుగౌడ్, ఇతరులు అభినందనలు తెలిపారు.

## రాజ్యాంగ రక్షణ యాత్ర కరపత్రం విడుదల



రుద్రంపూర్, మార్చి 30 - ప్రభాతవార్త:
జిల్లాలోని సింగరేణి హెడ్డాఫీస్ ఎదురుగా ఉన్న ఎస్సీ,ఎస్టీ ఆఫీస్‌లో కొత్తగూడెం మాల మహానాడు ఆధ్వర్యంలో రాజ్యాంగ రక్షన యాత్ర కరపత్రం కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్ ఆవిష్కరించారు. టౌన్ అధ్యక్షుడు గిడ్ల శ్యాంకుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... రానున్న దేశవ్యాప్త ఎన్నికల్లో బీజేపీపార్టీ 400 ఎంపీ సీట్లు గెలుచుకున్నట్లైతే డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించినటువంటి భారత రాజ్యాంగాన్ని మారుస్తామని బెదిరింపులకు పాలనపడుతుందని, కాబట్టి రానున్న ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బడికల పుష్పలత, గంధం కల్పన, రవికిరణ్, తాడి భరత్‌లు పాల్గొన్నారు.






చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## వధూవరులను ఆశీర్వదించిన తూము



లక్ష్మీదేవిపల్లి, మార్చి 30 - ప్రభాతవార్త:
మండలంలోని సీతారాంపురం పంచాయతీలో వాంకుడోత్ జానకీరాం కూతురు వివాహ వేడుకలో కాంగ్రెస్ పాఈర్ట రాష్ట్ర నాయకుడు తూము చౌదరి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రటరీ ఎండీ గౌస్ పాషా, బొట్టు శంకర్, గుమ్మడి ప్రసాద్, మోతిరాం, బానోత్ హుస్సేన్‌లు పాల్గొన్నారు.

## విద్యార్థుల రియంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి



కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 30 - ప్రభాతవార్త:
విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్స్, రీయంబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని, ప్రభుత్వం విద్యారంగం పట్ల నిర్లక్ష్యం తగదని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు ఆరోపించారు. స్థానిక మంచికంటి భవన్‌లో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు పాల్గొని మాట్లాడారు. గత 9 నెలలుగా ప్రభుత్వం డైట్ బిల్లులు ఇవ్వడం లేదని, డైట్ బిల్లులు ఇవ్వకుండా సంక్షేమ వసతి గృహాలు ఎలా నిర్వహించాలని అన్నారు. బిల్లుల మంజూరు కేవలం తెల్ల కాగితాలలో చూసుకోవడానికే కనిపిస్తున్నాయని, సంక్షేమ వసతి గృహాల అధికారుల అకౌంట్లలో డబ్బులు ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా డైట్ బిల్లులు సకాలంలో ఇవ్వని కారణంగా సంక్షేమ వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం భోజనం అందించడానికి వసతి గృహాల అధికారుల దగ్గర డబ్బులు లేని కారణంగా రెగ్యులర్ మెనూ ఇంప్లిమెంట్ చేయడానికి ఆటంకాలు ఏర్పడుతున్నాయని, పౌష్టిక విలువలు లేని ఆహారం కారణంగా విద్యార్థుల ఆరోగ్యం కుంటు పడుతుందన్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివిన విద్యార్థులకు ప్రభుత్వమే వేసవి సెలవుల్లో ఎంసెట్, నీట్ కోచింగ్ ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో వీరభద్రం, భయ్యా అభిమన్యు, భూపేందర్, మందా నాగకృష్ణ, భవ్య తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందుతున్న జీఎంలకు సన్మానం

కొత్తగూడెం, మార్చి 30 - ప్రభాతవార్త:
సింగరేని ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో సీపీపీ విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 31వ తేదీన పదవీ విరమణ పొందుతున్న జీఎంను శనివారం సన్మానించి వీడ్కోలు పలికారు. డైరెక్టర్ (పా) ఎన్‌వీకే శ్రీనివాస్, డైరెక్టర్ (పీపీ) వెంకటేశ్వర్‌రెడ్డిలు శాలువ కప్పి పుష్పగుచ్చాలు అందించారు. జీఎం హెచ్‌ఆర్‌డీ వెంకటేశ్వరరావు, జీఎం ఈఅండ్ఎం రామచంద్రమూర్తిలను సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లతో పాటు జీఎంలు జేఉ.రమేష్, సుబ్బారావు, బసవయ్య, వెంకటేశ్వరరావు, రవికుమార్, సూర్యనారాయణ, రాంకుమార్ రావు, హనుమంతరావు, కవితా నాయడు, సాయిబాబు, సుబ్బారావు, జానకీరాం, జేవీఎల్ గణపతి తదితరులు పాల్గొన్నారు.

# కేటీపీఎస్‌లో కారుణ్య నియామకాల దరఖాస్తులు పునరుద్ధరించాలి

**- సీఈలకు వినతి పత్రాలు అందజేసిన హెచ్142 యూనియన్ నాయకులు**





*పాల్వంచ, మార్చి 30 - ప్రభాతవార్త:*

కేటీపీఎస్‌లో కారుణ్య నియామకాల ధరఖాస్తులు పునరుద్ధరించాలని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్ 142 నాయకులు శనివారం కేటీపీఎస్ సీఈలను కోరారు. కేటీపీఎస్ 5,6 దశల సీఈ మేకా ప్రభాకర్‌రావు, 7వ దశ సీఈ పాలకుర్తి వెంకటేశ్వరరావులను యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కేవీ రామారావు కలిసి ప్రత్యేకంగా మాట్లాడారు. కేటీపీఎస్ కాంప్లెక్స్‌లలో 2022 నుంచి మరణించిన కార్మికులు, ఉద్యోగులు, ఆర్టిజన్ల కుటుంబాలు కారుణ్య నియామకాల కోసం ధరఖాసునత చేసుకున్నాయని, ఆప్పటి యాజమాన్యం జీవో 6ను వర్తింపజేస్తూ, వివిధ కారణాలను సాకుగా చూపించి వాటిని నిరాకరిస్తున్నట్లు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జెన్కో స్టేషన్ల హెడ్‌లకు ఉత్తర్వులను ఇచ్చారని, అనేకసార్లు కారుణ్య నియామకాలను చేపట్టాలని విన్నవించినా ఫలితం లేకపోయిందని, తర్వాత క్రమంలో ఇటీవల నూతనంగా ఏర్పడిన ప్రభుత్వంలోని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి విక్రమార్క మల్లు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో కలిసి విన్నవించామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస చారీ, సత్యరాజ్ స్టీవెన్, వెంపటి వెంకటేశ్వర్లు, షేక్ సయ్యద్, ఎర్రగడ్డ ప్రసాద్, శివరాం, శ్రీనివాస్, బాలు, వేణు పాల్గొన్నారు.

## జేపీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ



*జూలూరుపాడు, మార్చి 30 - ప్రభాతవార్త:*

గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ సందర్భంగా జేపీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు, ఆహారం పంపిణీ చేరశారు. మండలంలోని పేదలకు జేపీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఎస్సై జీవన్‌రాజు వీటిని ఇచ్చారు. జేపీఆర్ ట్రస్టు ద్వారా ఇడుపుల రాజు చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈకార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షుడు ఇడుపుల రాజు, కానిస్టేబుల్ సూర్యం,



కృష్ణ, ట్రస్టు సభ్యులు సంతాపురం ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

## ప్రేమానురాగాల సత్సమాజ నిర్మాణం గావించుకుందాం

*రుద్రంపూర్, మార్చి 30 - ప్రభాతవార్త:*

గాలి, నీరు, సూర్యరశ్మిని కలిసి పంచుకున్నట్లు పండుగ ఆనందాన్ని కూడా కలిసి పంచుకుందాం రండి అని జమాతే ఇస్లామీ హిందూ పట్టణ



అధ్యక్షుడు షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. శనివారం సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని రుద్రంపూర్ మసీదే ఖ్యూబాలో జమాతే ఇస్లామి హింద్ రుద్రంపూర్ శాఖ ఆధ్వర్యంలో రంజాన్ ఉపవాసాల విరామ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన మాట్లాడారు. మనందరి సృష్టికర్త అయిన దేవుడు ఒక్కడే అని, మనందరం పరస్పరం సోదరులమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేడు సంకుబాపన అనుదీప్, గూడెల్లి యాకయ్య, బావు సతీష్, కాంగ్రెస్ నాయకుడు వాసంపల్లి వినయ్, తాపీ సంఘం నాయకులు ఆదాము, శ్రీను, రామాలయ భజన కమిటీ సభ్యులు రాంచందర్, సమ్మయ్య, ఓదేలు, ఆటో డ్రైవర్ల యూనియణ్ నాయకులు జగన్, రంజిత్, శంకర్, షమీం, రబ్బాని, సోనుభాయ్, ఉమర్, రెహమత్ పాల్గొన్నారు.

## శ్రీవిద్యా విద్యాలయంలో గ్రాడ్యుయేషన్ డే సంబురాలు



*లక్ష్మీదేవిపల్లి, మార్చి 30 - ప్రభాతవార్త:*

స్థానిక శ్రీవిద్య విద్యాలయంలో శనివారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి ప్రాథమిక స్థాయి పూర్తి చేసుకొని మాధ్యమిక స్థాయిలోకి అడుగుపెడుతున్న ఎల్‌కేజీ చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే క్యాప్, దుస్తులు ధరించి సర్టిఫికెట్‌ను అందించారు. చిన్నారులు ప్రీ ప్రైమరీ విద్యను పూర్తి చేసుకొని ప్రైమరీ స్థాయికి వెళ్తున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు. కొందరు తమ అనుభూతులను ఉపాధ్యాయులతో, తల్లిదండ్రులతో పంచుకున్నారు. అంతేకాక సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అలరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ నున్న నిరుపమ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సింగరేణి జీఎం సత్యనారాయణ, విద్యాసంస్థల చైర్మన్ ఎంవీ చౌదరి, సీఈవో చైతన్యకృష్ణలు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## పాల్వంచ కళాపరిషత్ ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలు



*పాల్వంచ, మార్చి 30 - ప్రభాతవార్త:*

శ్రీక్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పాల్వంచ కళాపరిషత్, ఉగాది ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి కవితల పోటీని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతలకు నగదు పురస్కారం, జ్ఞాపికలతో పాటు దుశ్శాలువతో సత్కారం ఉంటుందని అన్నారు. ప్రథమ బహుమతి రూ.3116, ద్వితీయ బహుమతి రూ.2116, తృతీయ బహుమతి రూ.1516తో పాటు రెండు ప్రోత్సాహక బహుమతులు ఒక్కొక్కరికి రూ.1116 అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు డాక్టర్ బిక్కసాని సుధాకర్‌రావు, ప్రధాన కార్యదర్శి వేముల కొండలరావు, ఉపాధ్యక్షులు డాక్టర్ నామా బుచ్చయ్య, కోశాధికారి తలహర్లా లింగమూర్తి, కవితా పోటీల నిర్వాహకులు శిరంశెట్టి కాంతారావులు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## చలివేంద్రాలు ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి



*పాల్వంచ అర్బన్, మార్చి 30 - ప్రభాతవార్త:*

వేసవి దృష్ట్యా బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు పాత పాల్వంచలో శనివారం వీరభద్ర వాటర్ సర్వీసింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కొత్వాల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎండల తీవ్రత దృష్ట్యా పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో నీటి సరఫరా అయ్యేలా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని అనాననరు. ఈ కార్యక్రమంలో వద్దిపర్తి వీరరాఘవచారీ, గందమళ్ల రాజయ్య, గుమ్మడివల్లి నర్సింహారావు, తిరుమల రమేష్, కూర చంద్రం, నల్లమల్ల వేణు, బండారు సత్యనారాయణ, మోత్కూరి రవి, వజ్జల రాము, డాక్టర్ మస్తాన్, దారా చిరంజీవి, చారుగుండ్ల వెంకటేశ్వర్లు, రఘునాదరాజులు పాల్గొన్నారు.

## పోస్టుబ్యాంకు ఖాతాదారులు ఈకైవేసీ చేయించుకోవాలి

*పాల్వంచ అర్బన్, మార్చి 30 - ప్రభాతవార్త:*



జిల్లాలోని పాల్వంచ పోస్టల్ ఖాతాదారులు గత 2023-24 ఆర్థిక సంవత్సరంలో లావాదేవీలు జరపని పీపీఎఫ్, సుకన్య ఎస్‌బీ ఖాతాదారులు తమ అకౌంట్ నంబర్‌కు ఈ కేవైసీ చేయించుకోవాలని సబ్ పోస్టుమాస్టర్ నంద్యాల ఉపేందర్ అన్నారు. లేనియెడల మీ అకౌంట్‌కు సంబంధించినటువంటి లావాదేవీలు నిలిపివేయబడతాయని, ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవలని, అకౌంట్ నంబర్, ఆధార్ కార్డు, పాన్‌కార్డు జిరాకునసలు తీసుకొని సంబంధిత పోస్టాఫీస్‌లో సబ్మిట్ చేసి ఈకేవైసీ చేయించుకోవాలన్నారు.

## ఘనంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



*పాల్వంచ, మార్చి 30 - ప్రభాతవార్త:*

పట్టణంలోని సంజయ్‌నగర్‌లో ఉన్న శ్రీ వమాలక్ష్మమ్మ అమ్మవారి దేవాలయంలో జన్మస్థలంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా జరిగింది. శనివారం దేవాలయంలో పూజారులు పద్మనాభ శాస్త్రీ, మురళి, వపన్ అయ్యగార్ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. పాల్వంచ ప్రముఖ కాంట్రాక్టర్ జక్కుల వెంకటేశ్వర్లు, జక్కుల ప్రసాద్‌ల నేతృత్వంలో విగ్రహ దాతగా, విగ్రహ ప్రతిష్టను జరిపించారు. కొత్వాల దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవలయం నిర్వాహకులు కంచర్ల బాలకృష్ణ, చల్లా లక్ష్మీనారాయణ, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# 'పొనుగు' చెరువుపై ప్రముఖుల కన్ను

**రూ. కోట్ల విలువ చేసే చెరువు భూమిని రక్షించే నాధుడే లేడు**

**చెరువు శిఖంలో తనకు పట్టా ఉందంటూ బుకాయిస్తున్న అక్రమార్కులు**

**సుమారు 15 ఎకరాలకు నడి చెరువులో పెన్సింగ్ వేసిన దుస్థితి**

**చెరువు భూములకు పాస్‌పుస్తకాలు ఎలా వచ్చాయి**

**ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల సహకారంతోనే కబ్జాలు**

**కలెక్టర్ స్పందించాలని కోరుతున్న గ్రామస్తులు**







**చింతకాని, ప్రభాతవార్త**

ఖమ్మానికి అతి సమీపంలో ఉన్న భూములు.. వీటికి తోడు కొత్తగా కలెక్టర్ కార్యాలయం నిర్మించడంతో ఈ ప్రాంతంలో అమాంతం భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. కోట్లల్లో విలువ చేసే భూములకు రేట్లు పెరగడంతో ఖమ్మం పట్టణానికి చెందిన ప్రముఖులు కన్ను పొనుగు చెరువుపై పడింది. గద్దలా వచ్చి భూములను ఎగురేసుకు పోతున్నారు. భూములు చెరువు కింద ఉనానయా, కుంట కింద ఉన్నాయా, దేవాలయ భూములా. ప్రభుత్వ భూములా.. అనేది చూసేది లేదు. కంటికి భూమి ఉందని కనిపిస్తే చాలు అది ఎంతకైనా తెగింపు చేసి దొడ్డిదారిన కొనుగోలు చేయాల్సిందే అనే తరహాలో కొనుగోలు చేయాల్సిందే. అయినా దొరికితేనే కదా దొంగ, దొరకకపోతే దొర అనే చందంగా రియల్లర్ల చెరువులను సైతం అమ్ముతున్న దుస్థితి మండల పరిధిలోని వందనం గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే..

మండల పరిధిలోని వందనం గ్రామ శివారులో గంగమ్మ దేవాయలం అనుకుని పొనుగు చెరువు ఉంది. ఈ చెరువు యొక్క విస్తీర్ణం 52 ఎకరాల్లో 70, 71 సర్వే నెంబర్లలో చెరువు ప్రాంతం ఉంది. ప్రస్తుతం 52 ఎకరాల్లో ఉన్న చెరువు కాస్తా ప్రస్తుతం ఐదు ఎకరాలు వచ్చిందంటే చెరువుని ఎంతమంది బడాబాబులు కబ్జా చేసుకుని ఆక్రమించుకున్నారో దీన్ని బట్టి చూస్తే అర్ధమవుతుంది. ఈ మధ్య కాలంలో ఖమ్మం పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు తన తనయులు పొనుగు నడి చెరువులో పెన్సింగ్ వేసుకుని అందులో కొబ్బరి చెట్లు, వెదురు చెట్లు వేసి మరికొంత భూమిని ప్లాట్లు చేసిన దుస్థితి దాపురించిందంటే ఈ బడా ప్రముఖుల అక్రమం ఏ స్థాయిలో చేరిందో అర్ధం అవుతుంది. అంతేకాకుండా ప్లాట్ల రూపంలో ప్రభుత్వ భూముల్లో కూడా పుట్టగొడుగుల్లా వెంచర్లు వేసి యమ దర్జాగా చెట్టాపట్టాలేసుకుని తిరుగుతున్నారు. చెరువు భూములలో ఆక్రమించుకుని ఫెన్సింగ్ వేస్తుంటే ఇదేంటని ఎవరైనా అడిగితే ఈ భూములు తాము 50 సంవత్సరాల క్రితమే కొనుగోలు చేశామని తమ పేరుమీద పాస్ పుస్తకాలు ఉన్నాయని, తమ భూముల జోలికి ఎవరైనా వస్తే వాళ్ల అంతు చూస్తామంటూ రకరకాల ప్రలోభాలు, బెదిరింపులకు పాల్పడుతున్న సందర్భాలు ఉన్నాయి. ఇంత అక్రమానికి పాల్పడి చెరువును సైతం కబ్జా చేసుకుని అక్రమార్కులు రాజ్యమేలుతుంటే సంబంధితాధికారులు కనీసం కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లా కలెక్టర్ కార్యాలయానికి అనుకుని ఉన్న ప్రభుత్వ చెరువు భూముల్లో రక్షణ కరువైన పరిస్థితి దాపురించిందంటే బడా బాబుల బరితెగింపు ఏ స్థాయిలో ఉందో స్పష్టంగా తెలుస్తుంది. ప్రభుత్వ భూములకు రక్షణ కవచంలా ఉండవలసిన రెవెన్యూ అధికారులు మాముళ్ల మత్తులో జోగుతుంటే బడా రియల్టర్లు, ప్రముఖులు ఆ భూములను కబ్జా చేసుకుని దర్జాగా అనుభవిస్తున్న పరిస్థితి మండలంలో ఉంది. ఏదేమైనప్పటికీ కోట్లల్లో విలువ చేసే ప్రభుత్వ భూములను కబ్జా చేసుకున్న అక్రమార్కులపై కొరడా ఝుళిపించి కాపాడాలని పలువురు కోరుతున్నారు.

### రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్తా ఇరిగేషన్ డిఇ రాంప్రసాద్

వందనం గ్రామశివారులో ఉన్న పొనుగు చెరువు కబ్జాకు గురైందని ఇరిగేషన్ డిఇ రాంప్రసాద్‌ని వార్త వివరణ కోరగా ఈ విషయమై ఇప్పుడే తనదృష్టికి వచ్చిందని, దీనిపై పూర్తి విచారణ కోసం రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి విచారణ చేస్తామని ఆయన తెలిపారు.



### పూర్తిస్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకుంటాం తహసీల్దార్ అనంతుల రమేష్

వందనం శివారులో ఉన్న పొనుగు చెరువు కబ్జాకి గురైందని తహసీల్దార్ అనంతుల రమేష్‌ని వార్త వివరణ కోరగా ఈ విషయం ఇప్పుడే తన దృష్టికి వచ్చిందని దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# ఆ ఆఫీసర్ పేరు చెబితే దడ

(మొదటి పేజీ తరువాయి..)

మళ్ళీ దాదాపు దశాబ్దకాలం తరువాత అదే పరిస్థితి ఏర్పడుతున్నది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రస్తుతం రైతుకు అన్నంపెడుతున్న ఓ కీలక విభాగంలో అక్రమాలు జరిగాయనే ప్రచారం కొనసాగుతున్నది. జారీ చేయబడిన మొక్కల్లో 30శాతానికి పైగా ప్లాంటింగ్ జరగలేదని, రకరకాల కారణాలచేత రకరకాల మార్గాల్లో అవి నాశనమయ్యాయని, తద్వారా భారీ నష్టం సంభవించిందనేది ఆ ప్రచార సారాంశం. 2022-2023.,2023-2024 ఆర్ధిక సంవత్సరాలకు సంబంధించి పెద్దఎత్తున వ్యవస్థ దారిమళ్ళిందని కూడా తీవ్ర స్థాయిలో ఆరోపణలు చుట్టుముడుతున్నాయి. ఐతే ఇక్కడే ఆసక్తికర అంశం దాగి ఉన్నది. ఈ ప్లాంటింగ్‌కి సంబంధించి ప్రతీ మొక్కనీ ఉద్యానశాఖాధికారి తనిఖీచేసి నివేదిక తయారుచేసి ప్రభుత్వానికి పంపాల్సి ఉంటుంది. జారీ కాబడిన అమూల్యమైన మొక్కలు నిజంగా రైతుకి చేరుతున్నాయా ? ఒకవేళ చేరినా భూమిలో నాటకుండా నిర్లక్ష్యం చేస్తున్నారా ? అనే కోణంలో పర్యవేక్షణ అనివార్యం. బాధ్యత అంతా హార్టికల్చర్‌వారిదే. కాగా అడుగడుగునా నిజాయితీగా కన్నేసి చూస్తే ఖచ్చితంగా ఆ కీలక విభాగం ( ప్రస్తుతం వేలాది ఏకరాల్లో విస్తరించిన విభాగం) అవస్థలు పడుతుంది. అందువల్ల ఏదో ఇప్పటిదాకా కాస్త అటుఇటు సర్దుబాట్లతో బండి నడిచింది. ఇక ఇప్పుడు ఆ పప్పులు ఉడకవు. కొత్తగా వచ్చిన నిజాయితీ అధికారి భూతద్దం పట్టుకుని సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఒక్క మొక్క దారి తప్పినా వదిలేది లేదని భీష్మించుక్కూర్చున్నట్లు తెలుస్తున్నది. రానున్న ఏప్రిల్ 1 వ తేదీనుంచి ఆయన అశ్వమేధయాగం మొదలెడతారట. ప్రతీ క్షేత్రాన్ని జారీచేసిన రిజిస్టర్ ఆధారంగా జల్లెడపడతారట. దీంతో ఆ కీలక విభాగానికి కంగారు పట్టుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇచ్చిన మొక్కలకి-నాట్లు పడ్డదానికి మధ్య చాలా వ్యత్యాసం ఉన్నట్లు చెబుతున్నారు. ఆ మొక్కలన్నీ ఏమైపోయాయనే ఆరా వస్తే చాలామంది చిక్కుల్లో పడతారు. అందుకని ఓ వ్యూహాన్ని తెరమీదకి తెచ్చినట్లు ధృవపడని ప్రచారం సాగుతున్నది. అదేమంటే "అసలు ఈ అధికారిని ఇక్కడినుంచి సాగనంపి-మనకనుకూలంగా పనిచేసే పాత కాపునే తిరిగి తెచ్చుకుంటే పోలే" అనే స్థాయిలో కుట్రకు తెరతీశారని చెవులు కొరుక్కుంటున్నారు. అశ్వారావుపేట నియోజకవర్గానికి చెందిన ఓ ప్రముఖుడి ద్వారా "వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వద్ద ప్రతిపాదన" తేవాలనేది గూడుపుఠాణీ అట. ఐతే ఇలాంటి వాటికి ఆయన ఏనాడూ అనుమతించిన సందర్భాలు లేదు. తొలినాటి నుంచీ ఆయన ఖచ్చితత్వాన్ని ప్రభాతవార్త దగ్గరగా చూసిన అనుభవంతో చెబుతున్నాం ఎట్టిపరిస్థితుల్లోనూ ఆ ఫేషీలో వీరి ప్రణాళిక అమలు కాదు. ఈ ఎపిసోడ్‌లో ఇంకో ట్విస్ట్ ఉన్నది. కొందరు హార్టికల్చర్ అధికారులు ఇప్పటికే "అంతా వెర్రీగుడ్" అని ఇన్‌స్పెక్షన్ రిపోర్టులు తయారుచేశారట. ఈపరిస్థితుల్లో ఆ పెద్దసార్ ప్రతీ ఫీల్డ్‌నీ స్వయంగా తనిఖీ చేస్తే పాపం వీరి పరిస్థితి ఏమిటో.

ఇదిలా ఉండగా వేలాది ఎకరాల్లో విస్తరించిన కీలక విభాగ బాధ్యులవద్ద దీనిపై ప్రస్తావిస్తే ఆయన ఖండించారు.

తాము జారీ చేసిన ప్రతీ మొక్కా ఇంచక్కా రైతు పొలంలో పాతుకుని బతుకుతున్నదని, ఎంతటి అధికారులు వచ్చి చూసినా తమకు ఎలాంటి ఇబ్బంది లేదని, ఇక్కడ ఎలాంటి అక్రమాలకూ తావులేదని అన్నారు. ఆ అధికారిని బదిలీచేయించేంత శక్తి తమకు లేదని, ఇదంతా పుకార్లేనని కొట్టిపారేశారు.

# మళ్లీ మొదలైన గోవుల అక్రమ రవాణా

(మొదటి పేజీ తరువాయి..)



గోవులను అక్రమంగా రవాణా చేసే అక్రమార్కులను పోలీసులు పట్టుకొని వదిలేశారా... అంటే వదిలేశారనే వాదన ప్రజల నుంచి బలంగా వినిపిస్తోంది. మంగళవారం అర్ధరాత్రి భద్రాచలం మీదుగా గోవులను అక్రమంగా తరలిస్తుండగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు డిసిఎం వ్యాన్‌ను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి తరలించినట్లు సమాచారం. అయితే అట్టి పోలీసుల ఆదీనంలోకి తీసుకున్న గోవుల అక్రమ రవాణా వాహనాన్ని ఒక ప్రజా ప్రతినిధి ప్రమేయంతో ఆ వాహనాన్ని బుధవారం ఉదయం వదిలేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇట్టి వాహనాన్ని విడిచి పెట్టి అదే వాహనంలో ఫారెస్ట్ చెక్‌పోస్టు వద్ద కొంతమంది పోలీసులు సివిల్ డ్రస్‌లో వెళ్లి ఊరిదాటించి వచ్చినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై ప్రభాతవార్త పోలీసులను వివరణ కోరినప్పుడు వారి నుంచి పొంతన లేని సమాధానాలు రావడం కూడా ఆరోపణలకు బలం చేకూరుతుంది. గతంలో కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేసి వదశాలకు తరలించే నోరు లేని గోమాతలను రక్షించి అక్రమార్కులను శిక్షించి ప్రజల మన్ననలు పొందిన పోలీసులు ఇప్పుడు తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కోవడం గమనించదగ్గ విషయం.

# పొరపాట్లకు తావివ్వకుండా ఎన్నికల విధులు నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వి.పి.గౌతమ్**




ఖమ్మం, మార్చి30, ప్రభాతవార్త:-

ఎన్నికల నోడల్ అధికారులు, తమకు కేటాయించిన విధులను సమర్ధవంతంగా చేపట్టాలని,రాబోయే ఎన్నికలు ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు.శనివారం నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎన్నికల నోడల్ అధికారులతో ఎన్నికల సన్నద్ధతపై జిల్లా ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధులు అత్యంత జాగ్రత్తగా చేపట్టాలని, వందకు వంద శాతం సక్సెస్ చేయాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు సిబ్బందిలో ఓటుహక్కు ఇతర నియోజకవర్గాల్లో ఉంటే వెంటనే తమ ఓటను ఫారం-8 ద్వారా మార్చుకోవాలన్నారు.రాజకీయ పార్టీలు,అభ్యర్థులు వివిధ అనుమతుల కోసం దరఖాస్తులు సువిధలో 48గంటల ముందుగా సమర్పించేలా అవగాహన కల్పించాలన్నారు.అన్ని ఏఆర్ఓ కార్యాలయాలు, జిల్లా కలెక్టరేట్‌లో అనుమతులకై సింగిల్‌విండో కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు.ఈవిఎంల రవాణాకు అవసరం మేరకు 5డిజిటి వాహనాలు సిద్ధం చేయాలన్నారు. సెగ్మెంట్ల పరిధిలో స్ట్రాంగ్‌రూంలు సిద్ధం చేయాలన్నారు.స్ట్రాంగ్ రూంల వద్ద బందోబస్తు ప్రణాళిక చేయాలన్నారు. అక్రమ నగదు, మద్యం, ప్రలోభాల జప్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పోలింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎన్నికల సామాగ్రి సేకరణకు చర్యలు తీసుకోవాలని ఇంతవరకు వచ్చిన సామాగ్రి జాబితా ఇంకనూ రావాల్సిన సామాగ్రి జాబితా సమరి ్పంచాలన్నారు.పోలింగ్ సామాగ్రిలో వెల్‌ఫేర్ కిట్ కూడా ఇవ్వాలన్నారు .వచ్చే వారం అంతరాష్ట్ర సమన్వయ సమావేశం చేపట్టనున్నట్లు అట్టి సమావేశానికి సంబంధిత అధికారులు హాజరవ్వాలన్నారు.అంతరజిల్లా సమన్వయ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఫ్లయింగ్ స్కాడ్ వాహనాల్లో పిఏ సిస్టం అమర్చాలన్నారు.ఎన్నికల్లో వాడే బస్సులకు జిపిఎస్ పరికరాల అమర్చులను పూర్తి చేయాలన్నారు. బఫర్ బస్సులను అందుబాటులో ఉంచాలన్నారు.ఫిర్యాదుల విభాగానికి ఫిర్యాదులు వచ్చేలా సి-విజిల్ 1950 నెంబర్లపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలన్నారు.ఎస్‌హెచ్‌వోలు యువతతో సమావేశాలు ఏర్పాటు చేసి,సివిజిల్ యాప్ డౌన్‌లోడ్‌లు చేయించాలని యువతలో చైతన్యం తేవాలని అన్నారు.సువిధలో అనుమతుల విషయమై రోజువారి నివేదిక సమర్పించాలన్నారు. 5మహిళా, 1దివ్యాంగ, 1యూత్ ప్రత్యేక పోలింగ్ కేంద్ర ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు.సోషల్ మీడియాపై నిఘా పెట్టాలని ఎన్నికల సంబంద వదంతులపై ఎప్పటికప్పుడు స్పందించాలన్నారు.పోలింగ్ కేంద్రాల్లో మౌళిక సదుపాయాల కల్పన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.రూట్ మ్యాపులు, డిస్ట్రిబ్యూషన్,రిసెప్షన్ లేఅవుట్ల సిద్ధం చేయాలన్నారు.పోస్టల్ బ్యాలెట్ల ముద్రణ పూర్తి చేయాలన్నారు.ఎపిక్ కార్డుల పంపిణీకి చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, డి.మధుసూదన్‌నాయక్,శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్ శిక్షణా ఐపిఎస్ మౌనిక, అదనపు డిసిపి ప్రసాదరావు, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర సేవల విధులు నిర్వహించే వారికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్**

ఖమ్మం,మార్చి 30,ప్రభాతవార్త:-

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధులు, పోలింగ్ నాడు అత్యవసర సేవలు విధులు నిర్వహించే అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు.శనివారం అయన హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో మీడియా కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఎన్నికల అధికారులతో మీడియా కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి నూతన కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్,అదనపు కలెక్టర్‌లు సత్యప్రసాద్,మధుసూదన్‌నాయక్, నగరపాలకసంస్థ కమీషనర్ ఆదర్శ్‌సురభిలతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం ఎన్నికల విధులలో పాల్గొనే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగుంచుకునే అవకాశం కల్పించాలని వీరి కోసం ప్రతి ఆసెంబ్లీ సెగ్మెంట్ వద్ద తప్పనిసరిగా ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేయాల్సి ఉంటుందని అన్నారు. పోలింగ్ నాడు జిల్లాలో ఎన్నికలు విధులు నిర్వహించే పోలింగ్ సిబ ్బంది పేరు, ఎంప్లాయికోడ్, హోదా, మొబైల్ నెంబర్, ఓటరు వివరాలు, ఆసెంబ్లీ సెగ్మెంట్ వివరాలు రూపొందించాలని, పోలింగ్ సిబ్బంది



రాండమైజేషన్ ప్రక్రియ ముగిసిన వెంటనే సదరు ఉద్యోగులందరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సి-విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, సువిధ అనుమతులు జాప్యం లేకుండా నిర్ధేశించిన సమయంలో ఇవ్వాలని ఎన్నికల విధులకు నియమించబడిన ఉద్యోగులందరికీ శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని, ఎన్నికల విధులలో పాల్గొనే ఉద్యోగులందరి డేటాను ప్రత్యేకించి పోస్టల్ బ్యాలెట్‌కు సంబందించిన వివరాలను సేకరించి ఉంచాలని అన్నారు. సి-విజిల్‌పై విస్తృత ప్రచారం నిర్వహించాలని, స్థానిక చానళ్ళు పత్రికలలో ప్రచారం నిర్వహించాలని, గ్రామాలు, పట్టణాలలో టామ్ టామ్ ద్వారా ప్రచారం చేయాలని అన్నారు. అలాగే 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులకు వెంటనే స్పందించాలని, జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీకృత కంట్రోల్ రూమ్ 24 గంటలు పని చేస్తూ ఎప్పటి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. అలాగే ఓటరు జాబితా సవరణకు సంబంధించి పెండింగ్లో ఉన్న అన్ని రకాల ఫారాలను పరిష్కరించాలని చెప్పారు. అత్యవసర సేవల్లో పాల్గొనే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కోసం రిటర్నింగ్ అధికారికి ఏ ప్రిల్ 23లోపు ఫారం 12డి సమర్పించాలని, సదరు దరఖాస్తులను పరిశీలించి రిటర్నింగ్ అధికారి ఏప్రిల్ 24 నాడు ఆమోదించిన దరఖాస్తులకు ఎస్ఎంఎస్ ద్వారా ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రంపై సమాచారం అందిస్తారని, మే 3 నుంచి 8 వరకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద వారి ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు.85 సంవత్సరాల పైబడి పూర్తిగా నడవలేని సీనియర్ సిటిజెన్లకు నడవలేని దివ్యాంగులకు కోవిడ్ పెషెంట్లకు ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ ప్రవేశ పెట్టిందని ఇంటి వద్ద వినియోగించుకోవాలనుకునేవారు ఏప్రిల్ 23లోపు ఫారం 12డి సమర్పించాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి ఆద్వర ్యంలో దరఖాస్తులను పరిశీలించి ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునే అర్హులను ఏప్రిల్ 25 నాటికి ఎంపిక చేస్తారని, ఏఆర్ఓలు షెడ్యూల్ రూపొందించి బూత్ స్థాయి అధికారుల ద్వారా ఇంటికివచ్చే షెడ్యూల్ సమాచారం ఓటర్లకు అందించడం జరుగుతుందని అన్నారు. మే 3 నుంచి మే 6 వరకు మొదటి దశ, మే 8న రెండవ దశ ఇంటి వద్ద పోలింగ్ పూర్తి చేయడం జరుగుతుందని, ఇంటి వద్ద పోలింగ్‌కు వెళ్లే సమయంలో పోలింగ్ సిబ్బంది వీడియో గ్రాఫర్ తప్పనిసరిగా వెళ్తారని, రాజకీయ పార్టీలకు సైతం సమాచారం అందించడం జరుగుతుందని అన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో శిక్షణ సహాయ కలెక్టర్ యువరాజ్, డిఆర్డివో సన్యాసయ్య, జెడ్పిసిఈవో వినోద్, ఆర్డీఓ గణేష్, ఎస్డిసిరాజేశ్వరి, డిఈఓ సోమశేఖరశర్మ, కలెక్టర్ ఏఓ అరుణ, కలెక్టరేట్ సూపరిండెంట్లు మదన్‌గోపాల్, రాంబాబు అధికారులు తదితరులు పాల్గొన్నారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్**

# గుప్పుమంటున్న గంజాయి

**గంజాయి మత్తులో తూలుతున్న యువత**

**మత్తులో జోగుతూ డబ్బులు కావాలని తల్లిదండ్రులపై దాడులు**

**కొనుగోలుకు డబ్బులు పుట్టక దొంగతనాలకు పాల్పడుతున్న వైనం**

**పలు చోట్ల అడ్డాలు ఏర్పాటుచేసుకొని గంజాయి సేవిస్తున్న యువత**

**చోద్యం చూస్తున్న జిల్లా ఎక్సైజ్, పోలీసుశాఖ అధికారులు**

మధిరరూరల్-ప్రభాతవార్త



భావిభారత పౌరులుగా ఎదగాల్సిన యువత, విద్యార్థులు మత్తుకు బానిసలుగా మారి తమ భవితను చిత్తు చేసుకుంటున్నారు. కొందరు వ్యాపారులు యువకుల బలహీనతలను ఆసరా చేసుకొని మత్తులో దించి తమ పబ్బం గడుపుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇలాం టి యువకులను అక్రమ వ్యాపారులకు పురిగొల్పి మత్తుకు బానిసలుగా మార్చేస్తున్నారు. మరికొందరు యువకులు డబ్బులు సులువుగా సంపాదించాలనే ఆశతో మత్తులో పదార్థం రవాణా వ్యాపారాన్ని ఎంచుకుంటున్నారు. దీంతో పట్టుమని 25ఏళ్లు నిండకుండానే జైలుపాలై తమ భవిష్యత్‌ను అగమ్యగోచరంగా మార్చుకుంటున్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గంజాయిపై ఉక్కుపాదం మోపుతామని బహిరంగంగా ప్రకటనలు ఇవ్వడమే తప్ప దాన్ని అరికట్టేందుకు జిల్లా ఎక్సైజ్, పోలీసు యంత్రాంగం విఫలమవుతున్నారనే ఆరోపణలు విన్పిస్తోన్నాయి. ఈ గంజాయిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో వివిధ కుటుంబాల బ్రతుకులు చిన్నాభిన్నమవుతున్నాయి. డబ్బులు లేక భార్య మెడలో గొలుసులు తాకట్టు పెట్టిన సంఘటనలు అనేకం చోటుచేసుకుంటున్నాయి. ఇలా గంజాయికి బానిసైన యువత చెడు మార్గాల వైపు మొగ్గు చూపడంతో వారి భవిష్యత్ అంధకారం నెలకొంది.

ఖమ్మంజిల్లా మధిర పట్టణంలో గంజాయి రవాణా యథేచ్ఛగా సాగుతుంది. పలు వాహనాల్లో గంజాయి రవాణా సాగుతుండటంతో ఎక్సైజ్, పోలీసుశాఖ వారు తూతూమంత్రంగా దాడులు చేసి మమ అన్పిస్తున్నారు. మధిరలో గత కొంత కాలంగా యువత గంజాయి మత్తులో జోగుతుంది. పట్టణంలోని పలు ప్రాంతాల్లో అడ్డాలు ఏర్పాటుచేసుకొని మరీ యువకులు గంజాయి సేవిస్తున్నారు. ఆ అడ్డాల వైపు వెళ్లాలంటే తమపై దాడులకు దిగుతారేమోనని ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. జంకుతున్నారు. గంజాయి కొనుగోలుకు డబ్బులు కావాలని తల్లిదండ్రులు, కుటుంబసభ్యులపై దాడులు చేసిన సంఘటనలు కోకొల్లలు ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో గంజాయి తాగేందుకు డబ్బులు లేకపోవడంతో కొంతమంది యువకులు రాత్రుల సమయాల్లో దొంగతనాలకు పాల్పడుతున్నారనే ప్రచారం జరుగుతుంది. గంజాయి రవాణా యథేచ్ఛగా కొనసాగుతున్నా ఎక్సైజ్, పోలీసుశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు విన్పిస్తోన్నాయి.

డబ్బుల కోసం తల్లిదండ్రులు, కుటుంబసభ్యులపై దాడులు..

ఇదిలా ఉంటే గంజాయి సేవించేందుకు యువకులకు డబ్బులు లేక తల్లిదండ్రులు, కుటుంబసభ్యులపై దాడులకు దిగిన సంఘటనలు అనేకచోట్ల చోటుచేసుకుంటున్నాయి. అంతేకాకుండా అనేక పోలీస్‌స్టేషన్లలో తల్లిదండ్రులు, బంధువులపై దాడులు చేసిన కేసులు అనేకం నమోదయ్యాయి. అయినప్పటికీ జిల్లా ఎక్సైజ్, పోలీసుయంత్రాంగం గంజాయిని అరికట్టడంలో విఫలమవుతున్నారనే ఆరోపణలు విన్పిస్తోన్నాయి. గంజాయి సేవించిన యువత డబ్బులు లేక వివిధ దొంగతనాలకు పాల్పడిన సంఘటనలు కోకొల్లలు. దీంతో తల్లిదండ్రులు నిస్సహాయస్థితిలో ఏంచేయలేని దుస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇదిలా ఉంటే గంజాయి దొరక్కపోవడంతో కొంతమంది యువకులు వైట్‌నటర్‌ను తాగి మత్తులో జోగుతున్నారు.

**పలు చోట్ల అడ్డాలు....**

మధిర పట్టణంలో పలు చోట్ల యువత అడ్డాలను ఏర్పాటుచేసుకొని గంజాయి మత్తులో జోగుతున్నారు. మధిరలోని శివాలయం సమీపంలోని ఏటి ఒడ్డున ఉన్న కరకంపచెట్లతోపాటు మధిర మార్కెట్‌యార్డు, రైల్వేస్టేషన్ ఒకటోనెంబర్ ఫ్లాట్‌పాం చివరన అడ్డాలు ఏర్పాటుచేసుకొని గంజాయి సేవిస్తున్నారు. రాత్రుల సమయాల్లో గంజాయి మత్తులో యువత ప్రయాణీకుల పట్ల అమర్యాదగా ప్రవర్తించినట్లు ప్రచారం సాగుతోంది. తమ పరువు పోతుందేమోనన్న భయంతో కొంతమంది ప్రయాణీకులు ఈ విషయాన్ని బయటకు చెప్పేందుకు జంకుతిన్నారు. ఇప్పటికైనా జిల్లా ఎక్సైజ్, పోలీస్ యంత్రాంగం స్పందించి గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపి యువత గంజాయికి బానిసకాకుండా చూడాలని తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు వేడుకుంటున్నారు.




మణుగూరు, మణుగూరు క్రైం, పినపాక, అశ్వాపురం, కరకగూడెం

## న్యాయమైన వేతనాల కోసం పోరాడుతాం

**-సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాస్**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 30 :*



పలు రంగాల్లో పని చేసే కార్మికుల న్యాయమైన వేతనాల కోసం పోరాడుతామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాస్ అన్నారు. ఆయన శనివారం సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో మణుగూరు లేబర్ ఆఫీసర్‌ను కలిసి పట్టణంలో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కార్మిక వ్యతిరేక జీవోలు రద్దు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు శ్రమిస్తున్న కార్మికులకు వేతనాలు యాజమాన్యాలు సరిగా ఇవ్వడం లేదని, లాభాలు అర్జిస్తూ కార్మికుల శ్రమను దోపిడి చేస్తున్నారని అన్నారు. ఈ నెల 10 నుండి 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా కార్మికుల సమస్యలపై సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్రపల్లి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు రోజు వారి వేతనం రూ.600 ఇవ్వాలి

**-సీపీఎం మణుగూరు మండల కార్యదర్శి కొడిశాల రాములు**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 30 :*



ఉపాధి హామీ కూలీలకు రోజు వారి వేతనం రూ.600 చెల్లించాలని సీపీఎం మణుగూరు మండల కార్యదర్శి కొడిశాల రాములు అన్నారు. ఆయన శనివారం మండలంలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీలను కలిసి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు రోజు వారి వేతనం సరిపడా ఇవ్వడం లేదని అన్నారు. పని ప్రదేశాల్లో మంచినీరు, మెడికల్ కిట్, పనిముట్లు ఏర్పాట్లు వంటి వసతులు కల్పించడంలో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. కూలీలకు నగదు తక్షణమే అకౌంట్‌లో జమచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్రపల్లి సాంబశివరావు, పిట్టల నాగమణి, బొల్లం రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వోటూ జీఎంను కలిసి ఐఎన్‌టీయూసీ బ్రాంచి నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 30 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంగా శ్యాంసుందర్ ఇటీవల బాధ్యతలు చేపట్టడంతో ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.కృష్ణంరాజు ఆధ్వర్యంలో బ్రాంచి నాయకులు శనివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఐఎన్‌టీయూసీ నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, గట్టయ్య, షాబుద్దీన్, రాములు, జయరాజు, బి.వెంకటేశ్వర్లు, మస్తాన్, నాయుడు, శ్రీను పాల్గొన్నారు.

## వాహన తనిఖీలు చేపట్టిన ఆర్టీఓ

*పినపాక, మార్చి 30, ప్రభాతవార్త*



వాహన తనిఖీల అధికారి కిషన్‌రావు శనివారం మండల పరిధిలోని ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్డులో వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన పలు వాహనాలను ఆపి వాహనాలకు సంబంధించిన పలు పత్రాలను పరిశీలించారు. పత్రాలు లేని వాహన యాజమానులపై కేసులు నమోదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాహనాలకు సంబంధించిన యాజమానులు డ్రైవర్లు ప్రయాణాలు చేసే అపుడు సరైన పత్రాలు ఉన్నట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుని జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. అదేవిధంగా వాహనదారులు తప్పనిసరి నిబంధనలు పాటించాలని నిషేధిత వస్తువులు రవాణా చేయకూడదని ఓవర్ లోడుతో ప్రయాణం చేయకూడదని ట్రక్కుల యాజమానులకు సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటిస్తూ ప్రమాదాల నివారణకు సహకరించాలని ఆయన కోరారు.

## పేద గొల్ల కురుమల్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**-జిల్లా కార్యదర్శి లింగయ్య**

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*

తెలంగాణలోని పేద గొల్ల కురుమల్ని ఆర్థికంగా ఆదుకోవాలని జీఎంపిఎస్ జిల్లా కార్యదర్శి లింగయ్య అన్నారు. శనివారం ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు గొల్ల కురుమలను గొర్రెల పంపిణీతో కోటీశ్వరులను చేస్తామని హామీ ఇచ్చి డీడీలు కట్టించుకుని అప్పుల పాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో రూ.2లక్షల గొల్ల కురుమలకు నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చారని, పార్లమెంట్ ఎన్నికల ముందే ప్రకటించి పేద గొల్ల కురుమలను ఆదుకోవాలని అన్నారు. గత ప్రభుత్వాల వలె గొల్ల కురుమండి మోసం చేస్తే ప్రభుత్వంపై పోరాటం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ భూములను జీవో 559, 1016 ప్రకారం గుడ్లకాపుర సహకార సంఘాలకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు గుల్ల కురుమల మరణిస్తే 10 లక్షలు ఇన్సూరెన్స్ ద్వారా ఎక్స్‌గ్రేషియా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గంటే సమ్మయ్య, వేల్పుల రమేష్, చిగురుల చేరాలు, సహాయ కార్యదర్శి బండి పర్వతాలు రాజ్‌కుమార్, సాంబరాజు, గోదాల సంపత్, గంటి సాంబరాజు, తూముల కుమారస్వామి, కొలిపాక రాజు తదితరులు పాల్గొన్నారు.

## పని వేళలు మార్చాలి

**-ఐఎఫ్‌టీయూ మణుగూరు ఏరియా అధ్యక్షులు మంగీలాల్**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 30 :*




సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న నేపథ్యంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పని వేళలు మార్చాలని ఐఎఫ్‌టీయూ మణుగూరు ఏరియా అధ్యక్షులు మంగీలాల్ అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ, మల్లారం అడ్డా మీటింగ్‌లో మాట్లాడారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల కాంట్రాక్టు కార్మికులు పని చేయలేకపోతున్నారని ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం వరకు పని వేళలు మార్పులు చేయాలని ఆయన సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లు అందజేయాలని కోరారు. చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని, మెడికల్ కిట్లు ఏర్పాట్లు చేసి వడదెబ్బ తగలకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భీమయ్య, మంగయ్య, శ్రీరాములు, నాగరాజు, ఉప్పలయ్య, శ్రీను, రంగయ్య, రాంబాబు, లక్ష్మీ, కృష్ణమ్మ, ముణెమ్మ, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## పార్కింగ్‌లో ఉన్న లారీ నుండి బ్యాటరీలు మాయం చేసిన దొంగలు

*సారపాక ప్రభాతవార్త:*



ఇళ్లల్లో ఎవరూ లేని వేళల్లో దొంగతనం జరగడం మనం చూస్తూ ఉంటాము.. అలాగే ఇంటి ముందు పార్కింగ్ చేసిన వాహనాలు సైతం మాయం చేస్తున్న దొంగలు అదే రీతిలో రోడ్డు మీద పార్కింగ్ చేసిన లారీ నుండి బ్యాటరీలు దొంగిలించిన సంఘటన శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే సాఫీత ఎంటర్ ప్రైజెస్ సంబంధించిన లారీ శుక్రవారం సారపాక సత్యనారాయణ స్వామి ఆలయం వెనక రాష్ట్ర రహదారిపై పార్కింగ్ చేసిన ఏపి 16 టీఎక్స్ 5469 నెంబర్ గల లారీ నుండి సుమారు రూ.30వేలు విలువ గల కొత్త బ్యాటరీ దొంగలించారు. 12.10.2023 గతంలో కూడా ఇదే సాకేత ఎంటర్ ప్రైజెస్‌కి సంబంధించిన లారీలో బ్యాటరీలు దొంగలు మాయం చేయగా సంబంధిత సిబ్బంది బుర్గంపహాడ్ పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేశారు. వరుసగా రెండోసారి కూడా ఇదే తరహాలో దొంగతనం జరగడంతో శనివారం సూపర్వైజర్ కేసవరపు వెంకటనర్సింహారావు పోలీసులు ఫిర్యాదు చేశారు.

## స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్ చెక్ పోస్టును ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పి కిరణ్ ఖరే

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని సిఆర్ నగర్ (బాంబుల గడ్డ)లో ఏర్పాటు చేయబడిన చెక్ పోస్టును శనివారం ఎస్పీ కిరణ్ ఖరే గారు తనిఖీ చేశారు. అక్రమంగా మద్యం, నగదు, మాదకద్రవ్యాలు, ఎన్నికలలో ప్రభావితం చేసే బహుమతులను, రవాణా కాకుండా చెక్‌పోస్ట్ ను నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. 24 గంటలు చెక్పోస్టుల నందు తనిఖీ నిర్వహించాలని తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో వీడియోగ్రాఫీ తప్పనిసరి అని పేర్కొన్నారు. చెక్‌పోస్ట్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో, అప్రమత్తతతో విధులు నిర్వహించాలని ఎస్పి పేర్కొన్నారు.

## అర్ధ మండల దీక్షలు ప్రారంభం

*కాళేశ్వరం, మార్చి 30, ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లోని వీరాంజనేయ స్వామి దేవాలయంలో ఏప్రిల్ 23న హనుమాన్ చిన్న జయంతి పురస్కరించుకొని శనివారం నుండి సోమవారం వరకు హనుమాన్ ఆలయంలో అర్ధ మండల దీక్షలు కొనసాగుతాయని గురు స్వామి మాడుగుల బాపు శర్మ ఓ ప్రకటనలో తెలిపారు అలాగే వారి ఆధ్వర్యంలో శనివారం నాడు 500 మంది భక్తులు మాలధారణ ధరించారు ఈ కార్యక్రమంలో మాడుగుల పవన్ శర్మ భక్తులు పాల్గొన్నారు.

## ఎర్రగట్టు జాతర హుండీ లెక్కింపు

*హసన్ పర్తి ప్రభాతవార్త:*

హసన్ పర్తి మండల కేంద్రంలో మార్చి 25 నుంచి 29 వరకు జరిగిన శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల జాతరలో స్వామివారికి భక్తులు చెల్లించుకున్న కానుకలను ఆలయ ఈవో కిషన్‌రావు తన సిబ్బందితో శనివారం హుండీలు తెరిచే లెక్కింపు చేపట్టారు. భక్తులు హుండీలలో వేసిన కానుకలు రూపాయల రూపంలో రూ.418449 రాగా, ఒక విదేశీ కరెన్సీ, మిశ్రమ వెండి రూపంలో కానుకలు వచ్చాయి. గత సంవత్సరం జాతరతో పోలిస్తే ఈ జాతరలో హుండీ ఆదాయం తగ్గిందని ఈవో కిషన్‌రావు తెలిపాడు. హుండీ లెక్కింపు ఉత్సవ కమిటీ సభ్యులైన ఆరెల్లి వెంకటస్వామి, వేల్పుల సదానందం, వింజమూరి రమణ, పెద్దమ్మ సురేష్, నరోత్తం రెడ్డి, అటికం శ్రీనాథ్ గౌడ్, సుమంత్, ఆలయ పూజారులు వేదాంతం పార్థసారధాచార్యులు, శ్రీనివాసచార్యులుల సమక్షంలో చేపట్టినట్లు ఏవో కిషన్‌రావు తెలిపారు.



## లేబర్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ధర్నా




ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

కార్మికులకు నూతన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తక్షణమే డ్రాఫ్ట్ జీవోలను మార్పు చేస్తూ సుప్రీంకోర్టు, డాక్టర్ ఆక్రైడ్ ఫార్ములా ప్రకారం కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని సీఐటీయూ నాయకులు లేబర్ ఆఫీస్ ముందు ధర్నా చేపట్టి వినతి పత్రాన్ని అందజేశారు. శనివారం జరిగిన ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కార్యదర్శి అబ్దుల్‌నభి, జిల్లా కమిటీ సభ్యులు తాళ్లూరి కృష్ణ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల డ్రాఫ్ట్ జవీవోలను తక్షణమే సవరించి రూ.26వేలుగా వేతనాలు అందించేలా జీవోలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డ్రాఫ్ట్ జీవో విడుదల పాతసీసాలో కొత్తసారాగా ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 10వ తేదీ నుంచి 30వ తేదీ వరకు వేతనం డ్రాఫ్ట్ జీవోలను సవరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలలో పెట్రోల్ బంక్, షాఫ్ ఎంప్లాయిస్ అసోసియేషన్, సెక్యూరిటీ సర్వీసెస్, ఆటోమొబైల్ ఇంజినీరింగ్, ప్రయివేట్ విద్యాసంస్థలు, హాస్పిటల్స్, క్లినిక్, సిమెంట్, కాంక్రీట్ ఫైర్ వర్క్స్ తదితర రంగాల నుంచి అభిప్రాయ, సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వంపై కార్మిక రంఘాలు పెట్టుకున్న ఆశలను పెరుగుతున్న ధరలకు అనుగునంగా పెంచాలని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## సింగరేణి పాఠశాలలో సీబీఎస్ఈ విద్యకు గ్రీన్ సిగ్నల్

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:




సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల సమయంలో సింగరేణి పాఠశాలల్లో సీబీఎస్ఈ సెంట్రల్ సిలబస్‌లను అమలు చేయాలని అందుకు ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సంఘం బాధ్యత తీసుకుంటుందని ఇచ్చిన హామీ మేరకు యాజమాన్యం నిర్ణయం తీసుకుందని సంఘం డిప్యూటి ప్రధాన కార్యదర్శి కె.సారయ్య, బ్రాంచి కార్యదర్శి నజీర్ అన్నారు. ఈ మేరకు శనివారం వారు యాజమాన్యంకు సింగరేణజ పాఠశాలలో సెంట్రల్ సిలబస్ అమలుపై నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తూ అభినందనలను తెలిపారు. సింగరేణి పాఠశాలలో స్టేట్ సిలబస్‌లు మాత్రమే అమలువుతున్న నేపథ్యంలో ఎంతో మంది కార్మికుల పిల్లలను బయటచదివించి రూ.లక్షలు వెచ్చిస్తున్నారని ఇప్పుడు ఆ ఇబ్బందులు తొలగుతాయని తెలిపారు. గుర్తింపు సంఘంగా కార్మికుల కష్టాలనే కాకుండా వారి పిల్లల, కుటుంబాలు ఆర్థికంగా ఎక్కడా నష్టపోకుండా యాజమాన్యంతో మాట్లాడి ముందుకు వెళ్తామని అన్నారు. అందులో బాగంగానే అధినాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రటరీ రాజ్‌కుమార్ సెంట్రల్ సిలబస్ విషయమై యాజమాన్యంతో మాట్లాడి చర్చించారన్నారు. యాజమాన్యం విడుదల చేసిన సర్క్యూలర్‌కు సంబందించి అభిప్రాయ సేకరణ ఉంటుందని ఈ అభిప్రాయ సేకరణపై కార్మికులు, కార్మిక కుటుంబాలు సెంట్రల్ సిలబస్, స్టేట్ సిలబస్‌లపై తమ వర్షన్‌ను వివరించాల్సి ఉంటుందని గుర్తు చేశారు.

## బాల్యమిత్రురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నడికూడ,ప్రభాతవార్త:

నడికూడ మండలం రాయపర్తి గ్రామానికి చెందిన కురాకుల వరలక్ష్మి కుమారుడు నితిన్ వయస్సు 23 గత వారం రోజుల క్రితం మరణించడంతో వరలక్ష్మితో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుకున్న బాల్య మిత్రులు రాయపర్తిలోని ఆమె నివాసంలో కలిసి ప్రగాఢ సానుబూతి తెలిపారు. మిత్రురాలికి ఒక ఇద్దరు అమ్మాయిలు, ఒక కుమారుడు ఉండడం చేతికి అందివచ్చిన కుమారుడు నితిన్ మరణించడం చలా భాదాకరమన్నారు. ఆమె స్వగృహం రాయపర్తిలోని ఇంటికి వెళ్లి సానుబూతి తెలుపుతూ 22 వేల ఆర్థిక సాయం అందించారు. ఆర్థిక సాయం చేసిన వారిలో బాల్య మిత్రులు బొల్లపల్లి రుఘురాం, బొచ్చు నాగరాజు, బొమ్మకంటి చంద్రమౌళి, సుదమల్ల అనిల్, బొచ్చు కరుణాకర్, మడికొండ రామ్మూర్తి, లక్ష్మి, శ్యామల, సరిత మిగతా బాల్య మిత్రులు ఉన్నారు.

## రోజు బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్నిరవాణాలను పెంచాలి : డైరెక్టర్



ఇల్లందు, అర్భన్, మార్చి, ప్రభాతవార్త30:

ఇల్లందు ఏరియ పరిధిలో ఉన్న కోయ్యగూడెం ఓసీని ఇ అండ్ ఎం డైరెక్టర్ డి సత్యనారయణ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగ పని జరిగేప్రాంతం వద్దకు వెళ్ళి కార్మికుల పనితీరు గమనించారు. ఈ సందర్భంగ మాట్లాడుతూ, రోజువారి బొగ్గ ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించటంతో పాటు రవాణ సైతంజరగాలన్నారు. రక్షణతో కూడిన ఉత్పత్తే ప్రధాన లక్ష్యంగ సంస్థ, అధికారలు, కార్మికులు పని చేయాలన్నారు. ఇదిఇలా ఉండగ ఎండల తీవ్రత పెరుగుతున్నందునకార్మికులకు తగు రక్షణ చర్యలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అయన వెంట అధికారులు కేవవి రావు, నరసింహరాజు, సౌరబ్, శివశంకర్, రాజు అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌ఎన్ వృత్తికే వన్నె తెచ్చిన కళావతి

కామేపల్లి, మార్చి 30 ప్రభాతవార్త:





పిహెచ్‌ఎన్ బి.కళావతి వృత్తికే వన్నె తెచ్చి ఆదర్శంగా నిలిచారని డాక్టర్లు ఎన్.చందన, జి.శిరీష అన్నారు. కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో శనివారం నిర్వహించిన పదవి విరమణ సన్మానోత్సవ కార్యక్రమంలో కళావతిని పూలమాలలు ,శాలువాలతో ఘనంగా సత్కరించి ఆమె సేవలను కొనియాడారు. అనంతరం వారు మాట్లాడుతూ అందించిన సేవలతోనే సమాజంలో తగిన గుర్తింపు వైద్య సిబ్బందికి లభిస్తుందన్నారు. విశిష్ట సేవలు అందించి అందరికి ఆదర్శప్రాయురాలుగా నిలిచారని కొనియాడారు. కరోనా కట్టడి, లాక్‌డౌన్‌లో సైతం అత్యుత్తమ సేవలు అందించి స్ఫూర్తిదాయకంగా నిలవడం అభినందనీయం అన్నారు. ఘనంగా నిర్వహించిన ఈ సన్మానోత్సవ కార్యక్రమంలో సిహెచ్‌వో కె.సుధారాణి, హెచ్‌ఇవో బి.దూప్‌సింగ్, హెల్త్ సూపర్‌వైజర్లు ఎం.రాజు, నరేందర్‌నాయక్, రమణ, ఎఎన్‌ఎంలు బి.చంద్రిక, భూలమ్మ, అరుణ, తులసి, ముంతాజ్, రమణమ్మ, సక్కుబాయి, సునీత, నవత, గీతా బాయ్, గురువమ్మ, చిన్ని, హెల్త్ అసిస్టెంట్‌లు జి.తిరుమలరావు, జి.రాంబాబు, శ్రీను, సుధాకర్, ఎల్‌టి ఉమామహేశ్వరావు, విజయ్ శంకర్, ఫార్మాశిస్టులు సిరాజ్ ఉన్నీషాబేగం, కొత్తపల్లి కృష్ణరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కామేపల్లి, మార్చి 30 ప్రభాతవార్త:

కామేపల్లి మండల పరిధిలోని పొన్నెకల్ 33/11కేవీ ఉపకేంద్రం పరిధిలోని 11కేవీ బండిపాడు ఫీడర్‌లోని బండిపాడు, రాయిగూడెం, రుక్కితండా గ్రామాలలో ఆదివారం ఉదయం 7గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని కొత్తలింగాల ట్రాన్స్‌కో ఏఈ ఎన్.శ్రీనివాసులు శనివారం తెలిపారు. ఈ విషయాన్ని గృహ వినియోగదారులు, వ్యవసాయ వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు. చెట్ల కొమ్మలు తొలగింపు కార్యక్రమం, లైన్ల మరమ్మత్తులు ఉన్నందున విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు.

## సత్తమ్మ సంతాప సభ

ఆత్మకూర్(ఎస్),30మార్చి,ప్రభాతవార్త:

టిపిటిఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి పుప్పాల వీరనన మాతృమూర్తి పుప్పాల సత్తమ్మ సంతాప సభ పుప్పాల గూడెంలో శనివారం నిర్వహించారు. ఆమె చిత్రపటానికి ఏకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వి.కోటేశ్వర్ రావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్ కుమార్‌లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సత్తమ్మ విప్లవకారులను ఆదరించిందని, ఆమె పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉందని ఆమె చేసిన త్యాగాలను కొనియాడారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## 1 లక్ష 2 వేలు పలికిన సంత వేలం



గుండాల, మార్చి 30 ప్రభాతవార్త :

మండల కేంద్రంలో గ్రామ పంచాయితీ కార్యాలయంలో శనివారం జరిగిన సంత వేలంపాట 1 లక్ష 2 వేలు రూపాయలు పలికింది. ఈ వేలం పాటలో 9 మంది పాల్గొనగా అత్యధికంగా ఒక లక్షా రెండువేలకు లక్ష్మింపురం గ్రామానికి చెందిన సనప సుగుణారావు దక్కించుకున్నాడు. గత యేడాది నిర్వహించిన సంత వేలం పాట 82 వేలు పలుకగా ప్రస్తుతం 1 లక్ష 2 వేలు పలికింది. వేలం పాటలో ఎక్కువ మంది సభ్యులు పాల్గొనడంతో గత యేడాది కంటే అదనంగా 20 వేలు పలికింది. ఈ పాట పాడిన వారు సంవత్సరం పాటు సంతను నిర్వహించనున్నారు. ఈ వేలంపాట ప్రత్యేక అధికారి యస్ వి సత్యనారాయణ ఆధ్వర్యంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఠాకూర్ రామోహన్‌సింగ్, పిసా కమిటి కార్యదర్శి, కోశాదికారి పెండెకట్ల పెంటయ్య, గోవింద నర్సింమారావు, మాజీ సర్పంచ్ కోరం సీతారాములు, సిబ్బంది నాగరాజు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ ఎంపి అభ్యర్థిని గెలిపించుకుందాం



గుండాల, మార్చి 30 ప్రభాతవార్త :

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంటు నియోజక వర్గం నుండి ఆదివాసీ అభ్యర్థిని ఉమ్మడిగా ఎన్నికల బరిలో నిలిపి గెలిపించుకుందామని తుడుందెబ్బ ఆదివాసీ హక్కుల పోరాట సమితి జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్‌లు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ప్రధాన రాజకీయ పార్టీలైన బిఆర్‌యస్, కాంగ్రెస్ బిజేపీలు బంజారా సామాజిక వర్గానికి పార్లమెంట్ టికెట్ ఇచ్చి ఆదివాసీలకు ద్రోహం చేసారని ఆరోపించారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలో ఆదివాసీ ఓటు బ్యాంకు ఎక్కువ ఉన్నందున పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడి ఆదివాసీ అభ్యర్ధిని ఎన్నికల్లో నిలబెట్టి గెలిపించు కోవాల్సిన భాద్యత మన అందరిపై ఉందన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో మన హక్కులతో పాటు చట్టాల పరిరక్షణకు ఆదివాసీ ప్రజా ప్రతినిధులు గెలిచినప్పుడె హక్కులు పరిరక్షించ బడతాయని అన్నారు. గతంలో జరిగిన శాసనసభా ఎన్నికల్లో ఆదిలాబాద్ నుండి భద్రాచలం వరకు అధికార కాంగ్రెస్ పార్టీకి ఆదివాసీలే బలం చేకూర్చారని అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కూడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి విషయంలో పునరాలోచించి ఆదివాసీలకే టికెట్ ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో తుడుందెబ్బ నాయకులు గుంపిడి వెంకటేశ్వర్లు, పూనెం బాలకృష్ణ, వట్టం కన్నయ్య, శ్రీనివాస్, భద్రయ్య, వజ్జ ఎర్రయ్య, కన్నయ్య, వీరభద్రం, నర్సింహారావు, వెంకటేశ్వర్లు, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలపై సింగరేణి అధికారుల ప్రతాపం

**- బాబూక్యాంప్‌లో గూడు కూల్చేందు సిద్ధమైన అధికారులు**

**- అడ్డుకున్న గ్రామస్తులు, సీపీఐ నేతలు**

**కొత్తగూడెం, మార్చి 30 - ప్రభాతవార్త:**

ఇంట్లో ఉన్న వారందరూ గాఢ నిద్రలో ఉన్నారు... తెల్లవారు జామున ఏదో పెద్ద పెద్ద శబ్దాలు... చప్పుళ్లు వస్తున్నాయి... అసలేమైంది... ఏదైనా భూకంపం వస్తుందా... లేదా పెద్ద పెద్దగా ఉరుములు వస్తున్నాయా అనే అయోమయంలో ఉన్న వారు నిద్రలోంచి తేరుకొని చూసే సరికి ఒక్కసారిగా షాక్ అయ్యారు... అసలు ఏమైంది... ఎందుకు ప్రొక్లైన్లు వచ్చి కూల్చేందుకు సిద్ధమయ్యాయి... మాకు దీని గురించే ఏమీ తెలియదే.. ఇప్పుడేంచేయాలో అనేఆందోళనలో జనం పడ్డారు... పోలీసుల సహాయంతో సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఇంటిని కూల్చేందుకు వచ్చేశారు. తామంతా 40 ఏళ్లుగా ఇక్కడే కూలీ పనిచేసుకుంటూ జీవనం సాగించుకొని ఉంటున్నామని, దివ్యాంగులైన ముగ్గురు కూతుళ్లను సాదుకుంటూ జీవనం సాగిస్తూ ఆమె నివసిస్తున్న ఇల్లు సింగరేణి స్థలంలో ఉదంటూ తక్షణమే ఖాళీ చేయాలని దౌర్జన్యం చేస్తూ మహిళ ఇంట్లో సామాన్లు బయటికి విసిరేశారు. దీంతో సమాచారం తెలుసుకున్న బాబూక్యాంప్‌కు చెందిన సీపీఐ జిల్లా నాయకుడు దుర్గారాశి వెంకన్న, పొలమూరి శ్రీనివాస్‌ల సంఘటనా స్థలానికి వెళ్లి అడ్డుకున్నారు. మేదరలక్ష్మీ అనే మహిళ 40 ఏళ్లుగా బాబూక్యాంప్ ఏరియాలో నివసిస్తుందని, అనారోగ్య కారణంతో తన భర్తను కోల్పోయిన ఆమె తనకున్న ముగునఉగరు కూతుర్లను కూలీ పనులు చేసుకూంటూ కష్టంగా సాదుకుంటుందని, అలాంటి నిరుపేద ఇంటిపై దాడి చేయడం సరికాదన్నారు. విచక్షణా రహితంగా ఖాళీ చేయాలని దౌర్జన్యం చేయడం ఏంటని ప్రశిననంచారు. సింగరేణి అధికారులు, సిబ్బంది తీరును నిలదీశారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో వారు ఫోన్‌లో మాట్లాడి సమాచారం ఇచ్చారు. వెంటనే ఎమ్మెల్యే సింగరేణి అధికారులతో మాట్లాడారు. దీంతో వారు అక్కడి నుంచి వెళ్లిపోయారు. నిరుపేదరాలైన మహిళల పట్ల అండగా నిలిచి ఇల్లు కూల్చేందుకు సిద్ధపడిన సింగరేణి అధికారులను వెనక్కి పంపించేందుకు అండగా నిలిచిన సీపీఐ నాయకులను స్థానికులు అభినందించారు.

## ఎన్నికల నిర్వహణలో బాధ్యతగా ఉండాలి

**ఖమ్మం,మార్చి30, ప్రభాతవార్త:-**

స్వేచ్ఛ,న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతను నేరవేర్చాలని ఖమ్మం సర్కిల్ సహాయ కార్యదర్శి అధికారిణి సిహెచ్.వెంగమాంబ తెలిపారు.శనివారం స్థానిక రోటరి క్లబ్ నందు కార్మికశాఖ ఆధ్వర్యంలో టూ వీలర్ మోకానిక్ ఓనర్స్,వర్కర్స్ ఆసోసియేషన్ సభ్యులకు లోక్‌సభ ఎన్నికలపై సహాయ కార్మిక అధికారిణి అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా సహాయ కార్మిక అధికారిణి మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు సి-విజిల్,ఓటర్ హెల్ప్‌లైన్‌పై కార్మికులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.కార్మికులచే సి-విజిల్,ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ డౌన్‌లోడ్ చేయించుట జరిగిందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో సహాయ కార్మిక అధికారి పివికె.శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

## రన్‌ఫర్ జీసస్ క్రైస్తవుల ర్యాలీ

**ఖమ్మంకల్చరల్, మార్చి30, ప్రభాతవార్త:-**

ఖమ్మంలో రన్‌ఫర్ జీసస్ క్రైస్తవుల ర్యాలీని శనివారం నిర్వహించారు.ఈ ర్యాలీ ఉదయం 7గంటలకు ఎన్టీఆర్ సర్కిల్ నుండి కొత్త బస్టాండ్, బైపాస్‌రోడ్డు, డిఆర్‌డిప, బస్‌డిపో ఎదుట నుండి పెవిలియన్ గ్రౌండ్ వరకు సాగింది. సుమారు 2000 మంది ర్యాలీలో పాల్గొన్నారు. జయహో యేసు నిజముగా లేచి యున్నాడు.క్రీస్తు ధర్మశాస్త్రమునకు సమాప్తియై యున్నాడు.ఇదిగో లోకపాపములను మోసుకొనిపోవు దేవునిగొర్రపిల్ల దేవుడు లోకమును ఎంతో ప్రేమించునని, యేసు చెప్పెను నేనే సత్యమును జీవమును మార్గమును మనమింకను పాపులమైయుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయేను అని నినాదాలు చేశారు. కార్యక్రమంలో చల్లగుండ్ల రమేష్‌బాబు అధ్యక్షత వహించగా బిల్డర్స్ ఆసోసియేషన్ అధ్యక్షులు తుంపాల కృష్ణమోహన్, సిఎస్ఐ పిఎస్‌కమిటి చైర్మన్ పల్లా రాజశేఖర్, క్రైస్తవ పెద్దలు ఏర్పుల ప్రభాకర్‌లు జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మహసేన జిల్లా అధ్యక్షులు మందా సంజీవరావు, ఐక్యవేదిక అధ్యక్షులు తిమోతి, బిషన్ జాన్ కాంతారావు, వేముల సత్యం, జాకోబ్‌జాన్, ఎస్.బాలస్వామి, కె.బాబురావు, అభిషేక్, రవికిరణ్, బిపాల్, జగన్, సంజీవరావు, పాల్గొన్నారు.

## వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన విద్యార్థులు



**అశ్వారావుపేట రూరల్, మార్చి 30 ప్రభాతవార్త:**

మండల కేంద్రం అశ్వారావుపేటలో గల వ్యవసాయ కళాశాలకు సంబంధించిన వ్యవసాయ క్షేత్రాలను విసన్నపేట బాటనీ విద్యార్థులు శనివారం క్షేత్ర సందర్శన చేయడానికి వచ్చారు. ఈ క్రమంలో కళాశాలలోని వ్వయసాయ క్షేత్రాలను సందర్శించి అవగాహన పొందారు. బొప్పాయి, పుచ్చ, వంగ పంటలను సాగు చేసే విధానాలను తెలుసుకున్నారు. చెరుకు పంటను సాగు చేసే పద్దతులు, విద్యార్థులకు పుస్తకాలలో చదివిన చెరుకు సాగు చేసే విధానాలను క్షేత్ర స్థాయిలో వాటి



తయారీ గురించి డాక్టర్ రాంప్రసాద్ వివరించారు. డాక్టర్ లక్ష్మణ్ తేనెటీగల పెంపకం వాటి ఉపయోగాల గురించి తెలియజేశారు. కొబ్బరి తోటలోని, మామిడి తోటలోని వివిధ రకాల గురించి క్లుప్తంగా తెలుసుకున్నారు. వానపాముల ఎరువు తయారీ ఉపయోగాల గురించి డాక్టర్ పావని వివరించారు. అనంతరం కళాశాలలోని వివిధ ఆర్నమెంటల్ మొక్కలను చూసిన విద్యార్థులు వాటి వివరాలు తెలుసుకున్నారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జె హేమంత్ కుమార్ ఆదేశాల మేరకు డాక్టర్ కె శిరీష సమన్వయ పరచగా ఈ సందర్శనలో దుర్గా భవాని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లారీ బోల్తా.. తప్పిన ప్రమాదం

**ఇల్లెందు రూరల్: ప్రభాతవార్త:**



ఇల్లెందు మండలం ఒడ్డుగూడెం పంచాయితీ వైకుంతధామం సమీపంలో ప్రధాన రహదారిపక్కనే లారీ శనివారం తెల్లవారుజామునే బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్, క్లీనర్‌లకు ఎటువంటి ప్రమాదం చోటుచేసుకోకుకండా స్వల్ప గాయాలతో బయటపడ్డారని స్థానికులు పేర్కొంటున్నారు. తెల్లవారుజామున ఉదయం 3గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగిఉంటుందని సమాచారం. ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ర్అంకమ్మతల్లి ఆలయంలో వద్దిరాజు పూజలు



**రఘునాథపాలెం, మార్చి30, ప్రభాతవార్త:-**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శనివారం కైకొండాయిగూడెంలోని అంకమ్మ తల్లి ఆలయ గజస్థంభం అమ్మవారి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై ప్రత్యేక పూజలునిర్వహించారు. రవిచంద్రకు ఆలయ కమిటి చైర్మన్ కొమ్ము భాస్కర్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు.ఆలయ ప్రతిష్ట సందర్భంగా జరిగిన పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొని పూజరుల చేత ఆశీస్సులు అందుకున్నారు.అనంతరం పెద్ద ఎత్తున హాజరైన భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు నాగండ్ల కోటేశ్వరరావు,దండా జ్యోతిరెడ్డి పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.





## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## ఎల్‌ఓసి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే జారె



**దమ్మపేట, మార్చి 30 ప్రభాతవార్త:**

అనారోగ్యంతో బాధపడుతూ వైద్య నిమిత్తం ప్రభుత్వం నుండి మంజూరి కాబడిన ఎల్‌ఓసి చెక్కును అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి శనివారం అందజేశారు. మండల పరిధిలోని కొత్తూరు గ్రామానికి చెందిన సీసం రాంబాబు-వెంకటరమణ దంపతుల కుమార్తె హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. అయితే వైద్యం నిమిత్తం ప్రభుత్వానికి అర్జీ చేసుకోగా మంజూరైన రూ.2.20లక్షల ఎల్‌ఓసి పత్రాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హైదరాబాద్ వెళ్ళి నేరుగా కుటుంబానికి ఆయన చేతుల మీదుగా అందజేశారు. అదే విధంగా అశ్వారావుపేట మండలం ఒడ్డురంగాపురం గ్రామానికి చెందిన తమ్మిశెట్టి భానుశ్రీ కంటి సమస్యతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఎమ్మెల్యే జారె పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన టెన్త్ పరీక్షలు



**అశ్వారావుపేట రూరల్, మార్చి 30 ప్రభాతవార్త:**

10వ తరగతి వార్షిక పరీక్షలు అశ్వారావుపేట మండలంలో ప్రశాంతంగా ముగిసాయి. ఈనెల 18వ తేదీ నుండి నేటి వరకూ జరిగిన పబ్లిక పరీక్షలు శనివారంతో ముగిసాయి దీంతో వసతి గృహల విద్యార్థులు ఇంటిబాట పట్టారు. అశ్వారావుపేట మండలంలోని సున్నంబట్టి ఆశ్రమ గురుకుల పాఠశాల, అశ్వారావుపేట జిల్లా పరిషత్ పాఠశాల, అశ్వారావుపేట జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా విద్యాశాఖ, పోలీస్ ఆధ్వర్యంలో తగు చర్యలు చేపట్టారు. వమూడు కేంద్రాలను కలుపుకొని 641 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయడం జరిగింది. చివరి రోజు సోషల్ పరీక్షను విద్యార్థిని, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా హాజరై వ్రాశారు. పబ్లిక్ పరీక్షల నుండి విద్యార్థులకు ఉపశమనం కలగడంతో విద్యార్థులు రెట్టింపు ఉత్సాహంతో కేరింతలు కొడుతూ పరీక్షా హాల్ నుండి బయటకు వచ్చారు. వసతి గృహాల్లో, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు ఇంటిబాట పట్టారు. కొంత మంది విద్యార్థులు బరువెక్కిన హృదయాలతో స్నేహితులను, టీచర్‌లను కలుసుకొని వీడ్కోలు పలికారు.



## కిరణ్ ఆశయాలను సాధించుకుందాం

### ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య

కార్పొరేషన్, మార్చి30, ప్రభాతవార్త:-

తెలంగాణ ప్రొగ్రెసివ్ ఆటో అండ్ మోటర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.కిరణ్ సంస్మరణ సభను ఖమ్మం నగరంలో కాల్వొడ్డులో ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సభలో ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి జి.రామయ్య మాట్లాడుతూ ఆటో కార్మికుల కోసం కిరణం ఎనలేని సేవలు చేశారని ఆటోరంగ చరిత్రలోనే కిరణ్ చెరగని ముద్రవేశారని, మోటరు ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిస్వార్ధంగా పోరాటాలు నిర్వహించడాని అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అనేక తప్పుడు కేసులను ధైర్యంగా ఎదుర్కొని జైలు పాలైన వెనుకంజ వేయలేదని ధైర్యంగా ముందుకు సాగినాడని వారు అన్నారు.హైద్రాబాదు,రంగారెడ్డి, సంగారెడ్డి తెలంగాణ రాష్ట్రంలో ఆటో వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపకులలో కిరణ్ మొదటి వాడని, కార్మికులకు ఎంతో మేలు చేశాడని, కిరణ్ లేని లోటు పోర్చలేనిదని కిరణ్ ఆశయాల సాధన కోసం కార్మికులందరు పోరాడాలని వారి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటి సభ్యులు ఎడ్లపల్లి ఉపేందర్, ఐఎఫ్‌టియు ఖమ్మం ఏరియా కార్యదర్శి కె.శ్రీనివాసు నాయకులు ఎస్కేస్ సాలు, కొండయ్య,సుదర్శన్, వెంకటరామిరెడ్డి,రాము తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిపన్ను వడ్డీపై రాయితీ ఒక్కరోజు మాత్రమే

కార్పొరేషన్,మార్చి30, ప్రభాతవార్త:-

ఇంటిపన్ను బకాయిపై 90శాతం వడ్డీ రాయితీ రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది.ఈ నేపథ్యంలో ఖమ్మంనగర పాలక సంస్థ పరిధిలో గల బకాయిలను ప్రజలు సకాలంలో చెల్లించి నగర అభివృద్ధికి తోడ్పడాలని నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శసురభి పేర్కొన్నారు.ఇంకా ఒక్కరోజు మాత్రమే వడ్డీపై రాయితీ ఉన్నందున ఎవరైతే ఇంటి పన్ను కట్టాల్సిన వాళ్లు ఉంటే ఉదయం 7గంటల నుండి రాత్రి 9గంటల వరకు బిల్ కలెక్టర్ మీ ఏరియాలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో అందుబాటులో ఉంటారని తెలిపారు.అదే విధంగా ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో కౌంటర్‌ను ఏర్పాటు చేశామని కౌంటర్ ఉదయం 7గంటల నుండి రాత్రి 9గంటల వరకు ఉంటుందని ఈ సదవకాశాన్ని ఖమ్మంనగర ప్రజలందరు ఉపయోగించుకోవాలని కోరారు.

## డియంఅండ్‌హెచ్‌వో కార్యాలయంలో సుషేశ్వరరావుకు ఘన సన్మానం

కార్పొరేషన్,మార్చి30, ప్రభాతవార్త:-

33 ఏండ్లుగా ఖమ్మం జిల్లా డిఎంఅండ్‌హెచ్‌వో కార్యా లయంలో వ్యాక్సిన్ వెహికల్ డ్రైవర్‌గా పనిచేసిన సుశ్వేశ్వరరావు శనివారం పదవి విరమణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. డిఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయంలో సుషేశ్వరరావు దంపతులను డియంఅండ్‌హెచ్‌వో అధికారులు, తెలంగాణ ప్రభుత్వ ఖమ్మం ఉమ్మడి జిల్లా డ్రైవర్ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ ఉమ్మడి ఖమ్మంజిల్లా డ్రైవర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు యండి.అబ్దుల్ హకీమ్ మాట్లాడుతూ ప్రభుత్వపరంగా సుశేశ్వరరావుకు రావాల్సిన బెనిఫిట్స్‌ను త్వరగా అందజేయాలని అధికారులకు విన్నవించారు. ఏవో మోతియా, డాక్టర్ మోహన్‌రావు, సూపరిడెంట్ రాజేందర్, తెలంగాణ ప్రభుత్వ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి టి.పంతులు, జిల్లా గౌరవ అధ్య క్షులు నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు వై.వీరారెడ్డి, జిల్లా కోశాధికారి యాకుబు, జిల్లా ముఖ్య సలహాదారులు నయీామ్, గౌరి,రాములు, ప్రసా ద్, నరసింహా, వెంకటేశ్వర్లు, సుధాకర్, రఫీ, అబ్బు రాములు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి కాంగ్రెస్‌లో చేరా: రోశయ్య

కారేపల్లి,మార్చి 30, ప్రభాతవార్త :

తెలంగాన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేస్తున్న అభివృద్ధిని చూసి తాను బీఆర్ఎస్ పార్టీని వీడి, కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు సీతారాంపురం సొసైటీ డైరెక్టర్ మర్సకట్ల రోశయ్య తెలిపారు. శనివారం మాట్లాడుతూ.... 10సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజలకు జరిగింది ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 3నెల లోనే 6గ్యారంటీలను అమలు చేస్తోందని, నియోజకవర్గ అభివృద్ధికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అహర్నిశలు కృషి చేస్తున్నారని కితాభిచ్చారు. అభివృద్ధి సంక్షేమం 2కళ్ళుగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ పనిచేస్తోందని అందుకే తాను ప్రజలకు మరింత సేవ చేయాలనే సదుద్దేశ్యంతో కాంగ్రెస్ వైపు ఆకర్షితుడై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.

## పాఠశాలలకు వస్తువులు వితరణ





కారేపల్లి, మార్చి 30, ప్రభాతవార్త :

కారేపల్లి బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో సింగరేణి మండలంలో పలు పాఠశాలలకు బల్లలు వాటర్ ప్యూరిఫైడ్ సెట్ కంప్యూటర్స్‌ను శనివారం ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు వితరణగా అందజేశారు. మండల పరిధిలోని గేట్ పోలంపల్లి తండా స్కూల్, భాగ్యనగర్‌తండా యుపీఎస్ స్కూల్, ఉసిరికాయలపల్లి యుపీఎస్ స్కూల్, గుట్ట కింద గుంపు పీఎస్ స్కూల్‌లకు సంబ:దిచిన ప్యూరిఫైడ్ వాటర్ సెట్టు కంప్యూటర్ సిస్టమ్స్, విద్యార్థులకు బెంచీలు, టేబుల్స్, కుర్చీలు, బుక్స్ రాక్, ప్రైవేట్ స్కూల్‌లకు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించే క్రమంలో తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎస్‌బిఐ రివిజనల్ మేనేజర్ఎ జి విజయకుమార్ అన్నారు. సామాజిక సేవలో భాగంగా ప్రజా అవసరాలు గుర్తించడంతో పాటు విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఎస్‌బిఐ పనిచేస్తుందన్నారు. పంట రుణాలు పొందిన రైతులు సకాలంలో చెల్లించి మరి కొంత మంది రైతులకు ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలు కల్పించుటకు ముందుకొచ్చిన ఎస్‌బిఐ అధికారులకు గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ రబవరన్, ఎస్‌బిఐ కారేపల్లి బ్రాంచ్ మేనేజర్ గౌరవ శుక్ల, డిప్యూటీ మేనేజర్ ప్రభాకర్‌రావు, స్కూల్ హెడ్మాస్టర్ రాంబాబు, గ్రామ పంచాయితీ కార్యదర్శులు భద్రునాయక్, బన్సీలాల్, ఎట్టి రామరావు, బ్యాంకు సిబ్బంది, ఎట్ట నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గుడిపూడి కుటుంబ సభ్యులకు ఎంపీటీసీ పరామర్శ



కారేపల్లి,మార్చి 30, ప్రభాతవార్త :

గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గుడిపూడి నర్సయ్య మాతృమూర్తి వెంకటరామయ్య (90) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం తొడితలగూడ ఎంపీటీసీ పెద్దబోయిన ఉమాశంకర్ గుడిపూడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంకటరావమ్మ మృతి ఘనటనను అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని కల్పిస్తూ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఎంపీటీసీ వెంట కాంగ్రెస్ నాయకులు సొసైటీ డైరెక్టర్ మర్సకట్ల రోశయ్య, గేట్ కారేపల్లి మాజీ ఉప సర్పంచ్ వల్లభనేని చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు సాయిని తిరుపతయ్య, చెరుకూరి వెంకటేశ్వర్లు, ఎన్ఆర్ఐ గుడిపూడి తిరుమలరావు, దుగ్గినేని రామారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్‌కు న్యాయవాధి నగదు వితరణ

### మీడియా ప్రజాపక్షమే వహించాలి...

### న్యాయవాధి నర్సింగ్ శ్రీనివాసరావు

కారేపల్లి,మార్చి30, ప్రభాతవార్త :

కారేపల్లి ప్రెస్‌క్లబ్ ప్రముఖ న్యాయవాధి నర్సింగ్ శ్రీనివాసరావు నగదు వితరణ శనివారం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సీఎం పీఆర్వో దూదిపాళ్ళ విజయ్‌కుమార్ చేతుల మీదుగా అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావు, ప్రెస్‌క్లబ్ కోశాధికారి పాలిక శ్రీనివాస్‌లు రూ. 10వేలను అందజేశారు. ఎన్ఆర్ఐ ఫౌండేషన్ సభ్యులు నూతలపాటి నాగేశ్వరరావు రూ. వెయ్యి వితరణ చేశారు. ఈ సందర్భంగా నర్సింగ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ..... మీడియా ఎన్నటికి ప్రజాపక్షమే వహించాలన్నారు. మంచిని తేల్పుతూనే చెడుపై పోరాటం చేస్తేనే జర్నలిజ్టుకు గుర్తింపు ఉంటుందన్నారు. భారత రాజ్యాంగానికి 4స్తంభమైన మీడియా ప్రాముఖ్యత కీలకమైనదన్నారు. అన్ని వ్యవస్థలు సక్రమంగా పని చేయటానికి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా మీడియా పనిచేయాలని కోరారు. మీడియా కు తన వంతు సాయం ఎప్పటికి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాలోత్ శకుంతల, జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, ప్రెస్‌క్లబ్ పాలకవర్గ సభ్యులు అనంతారపు వెంకటాచారి, పగడాల నాగేశ్వరరావు, తేళ్ళ శ్రీనివాసరావు, కొత్తూరి శ్రీనివాసరావు, చిన్ని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## జామే మసీదులో పండ్లు పంపిణీ



కారేపలి, మార్చి 30, ప్రభాతవార్త :

రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా సింగరేణి బస్టాండ్ సెంటర్‌లోని ప్రముఖ డాక్యుమెంట్ రైటర్ గంగరబోయిన యాదగిరి సింగరేణి గ్రామంలోని జామా మసీదులో పండ్లు, ఖర్జూరాలు అందజేశారు. రంజాన్ ఉపవాస దీక్షలు అనంతరం ఇస్తార్ విందులో భాగంగా ఉపవాస దీక్షలు చేస్తున్న సుమారు. 130మంది ముస్లీం సోదరులకు అవసరమైన పండ్లను జామే మసీదు కమిటీ అద్యక్షుడు షేక్ మునీరుద్దీన్ పటేల్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అల్లా అందరిని చల్లగా చూడాలని, ఇలాంటి కార్యక్రమం చేపట్టిన యాదగిరి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అల్లా దీవెనలు ఉంటాయని మునిరుద్దీన్ పటేల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ ఉపాధ్యక్షుడు షేక్ షఫీ, కార్యదర్శి ఎండి యాకుబ్‌అలీ, కమిటీ సభ్యులు మతిన్, తాజుద్దీన్, గంగరబోయిన సాయి పూర్ణారావు, తెలుగుదేశం నాయకులు దూదిపాళ్ళ భాస్కరరావు, చిన్ని ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభు ఏసు సందేశాలే మానవాళికి మార్గదర్శకాలు





కారేపల్లి,మార్చి 30, ప్రభాతవార్త :

ప్రపంచంలో శాంతి సౌభాగ్యాలతో ఉండాలని తెలిపిన ప్రభు యేసు సందేశాలే మానవాళికి మార్గదర్శకాలుగా ఉన్నాయని ఏజీ సీఎం చర్చి ఫాస్టర్ ఎం ఏలియా అన్నారు. మండల పరిధిలోని ఎజీసీఎం సెంట్రల్ చర్చి మాదారంలో ఫాస్టర్ ఎం ఏలియా ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలు ఆయన మాట్లాడుతూ.... ప్రజలు ప్రణాన్ని తలుచుకుంటూ 40రోజులుగా అనెక మంది ఉపవాస దీక్షలు చేపట్టారన్నారు. క్రీస్తు సిలువలో పలికిన 7మాటలు క్రైస్తవ మార్గంలో నడుస్తున్న వారికి ఎన్నో ఆధ్యాత్మిక సత్యాలను నేర్పిస్తాయన్నారు. అదే విధంగా గుట్ట కింద గుంపు ఏజీసీఎం చర్చిలో పాస్టర్ జాన్‌వెస్లీ బాలాజీ తండా సాయిమన్ సంఘ పెద్దలు అజ్మీర సుఖియా, ఐజాక్ అబ్రహం, లస్కర్, అచ్చ సత్యపాల్ తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన శ్రీ సత్య అభయ ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు

**ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే దంపతులు**

*సత్తుపల్లి,మార్చి 30,ప్రభాతవార్త:*

సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలం, లక్ష్మీ నారాయణపురం (తాటాకులగూడెం)లో వేంచేసి ఉన్న శ్రీ సత్య అభయ ఆంజనేయ స్వామి 18వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు ఆలయ వ్యవస్థాపకులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మాత్యులు మల్ల భట్టి విక్రమార్క పర్సనల్ సెక్రటరీ, భాస్కర శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వేధ పండితుల మంత్రోశ్చరణల మధ్య శుక్ర, శనివారాలతో ఘనంగా ముగిశాయి. ఈ బ్రహ్మోత్సవాలకు చివరి రోజు శనివారం సత్తుపల్లి ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ దందపతులు హాజరై స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగా అన్నపురెడ్డి శివాలయం వ్యవస్థాపక అధ్యక్షులు



మారగాని శ్రీనివాసరావు, సీనియర్ జర్నలిస్ట్, రామదాసులు బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. వీరికి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు భాస్కర్ శర్మ సాధర స్వాగతం పలికారు. ఈ బ్రహ్మోత్సవాలకు తెలంగాణ ప్రాంతం నుండే కాకుండా సరిహద్దులో ఉన్న ఆంధ్రా రాష్ట్రానికి చెందిన పలు ప్రాంతాలకు చెందిన భక్తులు వేల సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. బ్రహ్మోత్సవాకు హాజరైనటు



వంటి భక్తులకు ఆలయ వ్యవస్థాపకులు భాస్కరశర్మ ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా దేవాలయం చుట్టూ సామియానాలు ఏర్పాటు చేసి దాదాపు 3 వేల మందికి మహా అన్న ప్రసాదాలను ఏర్పాటు చేయగా, భక్తులు తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు. ఈ బ్రహ్మోత్సవాలకు సత్తుపల్లి జేవీఆర్ మరియు కిష్టారం ప్రాజెక్టుల అధికారులు ప్రహల్లాద్, ఎంవి. నరిస్సంహారావులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

# క్రీస్తు జీవితం ఆదర్శవంతం

- ఎస్సై షాకీర్, ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు యెనోష్‌కుమార్- దేవుని కోసం పరుగెత్తడం గొప్ప విషయం
- మత సామరస్యతను కాపాడే బాధ్యత మనందరిదీ...- మండలంలో ఘనంగా రన్ ఫర్ జీసస్ కార్యక్రమం...





*కల్లూరు, మార్చి 30, ప్రభాతవార్త*

ఎవరి మత సిద్ధాంతాలను వారు పాటిస్తూ, దేశంలో మతసామరస్యతను కాపాడే బాధ్యత దేశ పౌరులదేనని శనివారం మండలంలో అఖిల భారత క్రైస్తవ సమాఖ్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు రెవ. పి. యెనోష్‌కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటి, ఎన్‌సిసి, టిసిసి సంయుక్తంగా నిర్వహించిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న స్థానిక ఎస్సై షాకీర్ అన్నారు. మండలంలో ఎన్ఎస్‌పి క్రాస్‌రోడ్డు నుంచి కొత్త బస్టాండ్ వరకు కొనసాగిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం క్రైస్తవులందరికి గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐసిసి రాష్ట్ర నాయకులు యెనోష్‌కుమార్ మాట్లాడుతూ చెడు మార్గంలో నడవకుండా ప్రతి ఒక్కరూ ఏసుక్రీస్తు జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని నడుచుకోవాలని అన్నారు. యేసుక్రీస్తు సిలువ మరణ పునర్థానములను ప్రకటిస్తూ యేసు కొరకు పరుగెత్తుట రన్ ఫర్ జీసస్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఏసు క్రీస్తు మరణం ద్వారా సర్వ మానవాళికి పాప క్షమాపణ కలిగిందన్నారు. ఆ శాంతి, సమాధానాలు దేశంలో నెలకొల్పబడటానికి క్రైస్తవులందరూ నిస్వార్ధంతో, నిష్టగా ప్రార్ధించాలని తెలిపారు. రాష్ట్రంలో పలు చోట్ల క్రైస్తవులపై దాడులు జరుగుతున్నాయని, క్రైస్తవులు ఐక్యంగా ఉంటూ జరుగుతున్న దాడులను ముక్తకంఠంతో ఖండించాలని తెలిపారు. క్రీస్తు ప్రేమను తెలియజేస్తున్న క్రైస్తవులపై దాడులు ఎందుకు జరుగుతున్నాయో అర్ధం కావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ, రాష్ట్ర క్షేమం కొరకు ప్రతి ఒక్క క్రైస్తవుడు ప్రార్ధించాలని కోరారు. కార్యక్రమం ఆద్యంతం క్రైస్తవ మత పెద్దల ప్రార్ధనలతో అత్యంత భక్తి శ్రద్దలతో కొనసాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రేయర్ సెల్ జిల్లా అధ్యక్షులు టి. నిర్మల్‌కుమార్, ఏఐసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్నాశి బాలరాజు, మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, మండల అధ్యక్షులు టి. ఎబినేజర్, గౌరవ అధ్యక్షులు టి.సంజీవరావు, ఉపాధ్యక్షులు పి. దయాకర్, కార్యదర్శి ఎం. జాన్ పరంజ్యోతి, కె. మహేష్, కె. మెషక్, దాసరి నతానియేల్, దేవ సహాయం, ఎం. కెనడి రాజ్, సమర్పణ పాల్, స్టీవెన్, రాజశేఖర్, సుందర్‌రాజు, దాసన్న, పెద్ద సంఖ్యలో క్రైస్తవ సోదరులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాపకార్ధ కూడికలో పాల్గొన్న సండ్ర



*కల్లూరు, మార్చి 30, ప్రభాతవార్త*

కల్లూరు శాంతినగర్‌కు చెందిన ఐబిసి చర్చి పాస్టర్ కీ.శే. గౌడిపేరు జర్మిబాబు ప్రథమ జ్ఞాపకార్ధ ఆరాధన కూడిక శనివారం చర్చి ప్రాంగణంలో నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై జర్మిబాబు సేవలను, సంఘంలో ఆయన చేసిన దైవ సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జర్మిబాబు సోదరులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, పలు సంఘాల పాస్టర్లు, సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధికార ప్రతినిధిగా శోభారెడ్డి

*పెన్‌పహాడ్,30మార్చి,ప్రభాతవార్త:*

బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధికార ప్రతినిధిగా పెన్ పహాడ్ మండలంలోని లింగాల గ్రామానికి చెందిన శోభారెడ్డి ఎంపికైనట్లు పార్టీ రాష్ట్ర మహిళా మోర్చ అధ్యక్షురాలు శిల్పారెడ్డి ప్రకటించారు.కాగా ఆమె నియామక పత్రాన్ని సూర్యాపేట బిజెపి కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరావు చేతులమీదుగా శనివారం అందజేశారు.ఈ సందర్భంగా శోభారెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర జిల్లా,మండల,గ్రామాల స్థాయి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర,బూర మల్సూర్ గౌడ్,ధనుంజయ్‌గౌడ్, అబిద్, క్రాంతిరెడ్డి,అర్రూరి శివ,సలీం, తళ్లపెల్లి మధు, మామిడి సంధ్య,మామిడి శ్రీనివాస్, మామిడి సోమయ్య,సురభి రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## బధిలీపై వెళ్తున్న పీవోను సన్మానించిన ఏఐటియుసి



*సత్తుపల్లి,మార్చి 30,ప్రభాతవార్త:*

సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో దీర్ఘకాలంగా పని చేసిన ప్రాజెక్టు అధికారి ఎస్. వెంకటాచారి కొత్తగూడెం కార్పొరేట్ కు బధిలీపై వెళ్తున్న సందర్భంగా ఏఐటియుసి నాయకులు శనివారం ఆయనను ఘనంగా సన్మానించారు అదే విధంగా ఈయన స్థానంలో ప్రాజెక్టు అధికారిగా వచ్చిన ప్రహల్లాద్‌కు ఏఐటియుసి నాయకులు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు ధార భీమయ్య, బ్రాంచ్ కార్యదర్శి సుముద్రాల సుధాకర్, అసిస్టెంట్ కార్యదర్శి సూర్య ప్రకాష్‌రావు, ఫిట్ కార్యదర్శి జి. నర్సింహారావు, ఆ సంఘంనాయకులు సుధాకర్, బాల సుబ్రహ్మణ్యం, తాండవ కృష్ణ, మధుకర్, మహేష్, అనుచారి, సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## టీబీ వ్యాధిపై అవగాహన కార్యక్రమం



*తల్లాడ, మార్చి 30, ప్రభాతవార్త*

జిల్లా టీబీ నిర్మూలన అధికారి డాక్టర్ సుబ్బారావు ఆదేశాల మేరకు వైద్యాధికారి డాక్టర్ ఐ. రత్నమనోహర్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని అంబేద్కర్ నగర్ గ్రామపంచాయితీ నందు శనివారం వైద్య శిబిరం నిర్వహించి, టీబీ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టిబి నోడల్ పర్సన్ కొత్తా పెద్ద పుల్లయ్య, టిబి చికిత్స సూపర్‌వైజర్ వై. సురేష్‌లు మాట్లాడుతూ 2025 కెల్లా టిబి రహిత తెలంగాణ రాష్ట్రాన్ని నిర్మించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ టిబి వ్యాధిపై అవగాహన కలిగి ఉండి, స్వచ్ఛందంగా ముందుకొచ్చి టీబీ వ్యాధి లక్షణాలున్న వారు ప్రతి ఒక్కరు కళ్ళె పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తూ టీబీ వ్యాధి లక్షణాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిబి ల్యాబ్ సూపర్‌వైజర్ ఆర్. సంజీవ్‌కుమార్, పంచాయతీ సెక్రటరీ ఉషారాణి, ఎఎన్ఎం అరుణిమ, ఆశా కార్యకర్త సునీత, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బోర్ వేయించుకోవాలంటే అనుమతి తప్పనిసరి

## - తహశీల్దార్ వి. రవికుమార్

*తల్లాడ, మార్చి 30, ప్రభాతవార్త*



వేసవి సీజన్ కావడంతో బోర్లు వేసుకునే వారు తమ వద్ద అనుమతి తీసుకోవాలని తహశీల్దార్ వి. రవికుమార్ వెల్లడించారు. వోల్టా చట్టం అమల్లో ఉన్నందున బోర్లు వేయించుకునే అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని లేని పక్షంలో అత్యుత్సాహంగా బోర్లు వేస్తే వాహనాన్ని, బోరు వేయించుకున్న వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# ఎన్నికల సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలి



**- వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్**

**- పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రియాంక అల**

కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 30 – ప్రభాతవార్త:

పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతీ ఉద్యోగికి తప్పనిసరిగా పోస్టల్‌బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల ధికారి వికాస్‌రాజ్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యంపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఐడీవోసీ నుంచి కలెక్టర్ ప్రియాంక ఆల, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వికాస్‌రాజ్ మాట్లాడుతూ... పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ ముగిసిన వెంటనే సదరు ఉద్యోగులందరికీ తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే



ప్రతీ ఒక్కరికీ తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందించే దిశగా అవసరమైన మేర అదనపు ఫారం 12లు సిద్ధం చేసుకోవాలని, ఎన్నికల సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహించే సమయంలో అవసరమైన మేర కంప్యూటర్లు ఏర్పాటు చేసి ఫారం 12లు అందజేసి ఉద్యోగి ఆప్షన్ తీసుకోవాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి సమర్పించిన ఆప్షన్ల ప్రకారం ఏ ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద తమ ఓటుహక్కు వినియోగించుకోవాలో అనే అంశం ఎస్ఎంఎస్ ద్వారా పంపడం జరుగుతుందని, ఓటుహక్కు వినియోగించుకోవడం కోసం ప్రత్యేక సాధారణ సెలవు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రతీ జిల్లాలో ఉద్యోగుల నుంచి ఫారం 12 తీసుకొని ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని, ఆన్‌లైన్‌లో నమోదు చేసిన ఫారం 12లు సంబంధిత పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారుల వద్ద వెళ్తాయన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల మాట్లాడుతూ... ఏప్రిల్ 1,2,3 తేదీల్లో జరిగే ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల శిక్షణా కార్యక్రమానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆర్వోలను ఆదేశించారు. శిక్షనకు హాజరు అయ్యే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు తప్పనిసరిగా ఎపిక్ కార్డులను తీసుకురావాలని, జిల్లాలో ప్రతీ శిక్షణా కేంద్రానికి ఇంచార్జిగా జిల్లా అధికారులను నియమించడం జరిగిందన్నారు. ప్రతీ అధికారి వారికి కేటాయించిన కేంద్రాలను తనిఖీ చేసి అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఎన్నికల విధి నిర్వహణ కారణంగా పోలింగ్ రోజు ఓటు వేసే అవకాశం లేని ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించాలని కలెక్టర్ చెప్పారు. ఎన్నికల నిర్వహణ నిర్వర్తించేందుకు జిల్లాలో వినియోగించే ప్రతీ సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 85 ఏళ్ల వయస్సు కలిగిన వారు, దివ్యాంగులు ధరఖాస్తు చేసుకుంటే వారి ఇంటి వదనదకు పోలింగ్ అధికారులు వచ్చి ఓటు వేసే అవకాశం కల్పిస్తారని, ఏ తేదీ ఏ సమయంలో వచ్చేది ముందుగానే సమాచారం ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఏఆర్‌వోలు, ఎలక్షన్ సూపరింటెండెంట్లు దారా ప్రసాద్, రంగ ప్రసాద్, తహసీల్దార్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరే ప్రయత్నాలను అడ్డుకుంటాం...: బోడేపూడి

*కామేపల్లి, మార్చి 30 ప్రభాతవార్త:*

అధికార కాంగ్రెస్ పార్టీలో మండల బిఆర్ఎస్ నేత వారి అనుచరులు చేరే ప్రయత్నాలను అడ్డుకుంటామని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు,సీనియర్ అడ్వకేట్ బోడేపూడి విఠల్‌రావు స్పష్టం చేశారు.కామేపల్లి మండలం కొత్తలింగాల శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.అధికారం ఉన్నప్పుడు దాన్ని అడ్డుపెట్టుకొని అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారని వారిని ప్రజలు క్షమించరని ఖచ్చితంగా శిక్షిస్తారని అన్నారు.అనతి కాలంలోనే వారి నిజ స్వరూపాన్ని బయటపెడతామని అన్నారు.తమను తమ అన్న బోడేపూడి రమేష్ బాబు పేరు చెప్పుకొని ఆయన వారసులమని చలామని అవుతున్న వారికి బుద్ది చెప్తామని అన్నారు.బోడేపూడి వారసులు తామవుతామని, ఇతరులు ఏలా అవుతారని ఆయన ప్రశ్నించారు.బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇప్పటికే 3పార్టీలు మారాడని సిద్దాంతం కోసం కాకుండా తన స్వలాభం కోసం పార్టీలు మారడం ఆయనకు ఆనవాయితీగా వస్తుందని తెలిపారు.అధికార కాంగ్రెస్ పార్టీలో చేరడానికి విశ్వప్రయత్నం చేస్తున్నారని వారిని



అడ్డుకుంటామని తెలిపారు.మహబూబ్‌బాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు.

## ఈస్టర్‌డేకు ముస్తాబైన చర్చిలు

*కామేపల్లి, మార్చి 30 ప్రభాతవార్త:*

లోకరక్షకుడైన ఏసుక్రీస్తు ప్రపంచ మానవాళి పాపవిమోచనకై తన 33వ ఏటా శిలువపై సజీవ మరణం పొంది తిరిగి మూడవ రోజు సజీవంగా లేవడంను పురస్కరించుకొని ఆదివారం అత్యంత భక్తి శ్రద్ధలతో,ఆనందోత్స వాలతో నిర్వహించనున్న ఈస్టర్‌డే వేడుకలకు కామేపల్లి మండలంలో వివిధ చర్చిలు ముస్తాబైయ్యాయి.వేడుకలను పురస్కరించుకొని ఇప్పటికే రంగులు, విద్యుత్ దీపాలతో చర్చిలను క్రైస్తవ సోదరులు ముస్తాబు చేశారు.ఉపవాసాలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తూ వేడుకలకు ఘనస్వాగతం పలుకుతున్నారు.దీంతో మండల వ్యాప్తంగా పండుగ వాతావరణంతో పాటు,ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఉపవాసాల ప్రక్రియ ముగియడం, జీసస్ పునరుత్తానం చెందటంతో మండల వ్యాప్తంగా క్రైస్తవ సోదరుల్లో ఆనందోత్స వం నెలకొంది.కామేపల్లి, కొత్తలింగాల ఆర్‌సిఎం చర్చిలలో విచారణ గురువులు కనపర్తి ప్రకాష్,వినయ్, మ్యారియో,కామేపల్లి పరిశుద్ధ పౌలు దేవాలయం ,గోపాలపురం నిరీక్షణ ప్రార్ధన మందిరం,కల్వరి గ్రేస్ మినిస్ట్రీస్ లో పాస్టర్లు ప్రతాప్,జల్లా దేవమణి, మేరీ,ఇతర చర్చిలలో ఫాస్టర్‌లు ఏలీయా,యోహాన్,ఎన్నమాల శ్యానుందర్,ఎన్.యోహాన్,డి.ప్రభుదాన్, కొత్తగట్టు ఏలిషా శ్రీనివాస్, జాన్సన్,రాజన్న, రమేష్,జె.లూసీ,ఏబినేజర్ తదితరుల నేతృత్వంలో శనివారం ప్రత్యేక ప్రార్ధనలు కొనసాగాయి.క్రైస్తవ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను



విజయవంతం చేయాలని వారు కోరారు.సృష్టి కర్త ఏసుక్రీస్తు మానవాళి పాప పరిహార్థమై సజీవ మరణం పొంది తిరిగి జన్మించిన ఈస్టర్‌డేను పురస్కరించుకొని క్రైస్తవ సోదరులకు ప్రజాప్రతి నిధులు,అధికారులు,ఉద్యోగులు,గ్రామస్తులు శుభా కాంక్షలు తెలిపారు.క్రైస్తవ సోదరులు వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో, ఆనందోత్స వాలతో కలిసికట్టుగా జరుపుకోవాలని కోరారు.జీసస్ సందేశానికి అనుగుణంగా సత్‌ప్రవర్తనతో జీవించి అందరికి ఆదర్శంగా నిలవాలని వారు అన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## ఎస్‌ఎఫ్ఐ డివిజన్ మహాసభలను జయప్రదం చేయండి



*నేలకొండపల్లి, మార్చి 30 ప్రభాతవార్త:*

ఏప్రిల్ 1వ తేదీన ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నేలకొండపల్లి నందు జరుగనున్న ఎస్ఎఫ్ఐ పాలేరు డివిజన్ మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పొనుకుల సుధాకర్ పిలుపు నిచ్చారు. శనివారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ అమరజీవులు భగత్‌సింగ్, చేగువేరా, అంబేద్కర్‌ల స్ఫూర్తితో విద్యారంగ సమస్యల పరిష్కారానికి అనునిత్యం ఎస్ఎఫ్ఐ పోరాడుతోందని ఆయన చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైనాయని ఆయన విమర్శించారు. ఎస్ఎఫ్ఐ పాలేరు డివిజన్ మహసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బోడ వెంకట్, ఎస్‌కే.మౌలానా, వినయ్, సన్నీ, రమ్య, ప్రియ తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు, ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో ధర్నా



*నేలకొండపల్లి, మార్చి 30 ప్రభాతవార్త:*

గ్రామ పంచాయతీ వర్కర్‌ల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, గ్రామ పంచాయతీ వర్కర్‌ల పై జరిగే వేధింపులను అరికట్టాలని డిమాండ్ చేస్తూ సిఐటియు, ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ వర్కర్‌లు శనివారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కొణిజర్ల మండలంలోని ఆంజనేయపురం గ్రామ పంచాయతీ సిబ్బంది పై ఆగ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి చేస్తున్న వేధింపు చర్యల పై తగిన చర్యలు చేపట్టాలని, గ్రామ పంచాయతీ వర్కర్‌ల పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలని వారు నినాధాలు చేసారు. అనంతరం, మండల పరిషత్ కార్యాలయం నందు స్థానిక ఎంపివో శివకు వారు వినతిపత్రం అందచేసారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకుడు పగిడికత్తుల నాగేశ్వరరావు, ఐఎఫ్‌టియు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు, నాయకులు రహమతుల్లా, వీరబాబు, తేజావత్ నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, వీరయ్య, అనిత, వంగూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రేస్ నాయకుల నిరసన

*నడికూడ,ప్రభాతవార్త:*

కాంగ్రేస్ పార్టీకి చెందిన బ్యాంక్ అకౌంట్లు ఫ్రీజ్ చేయడాన్ని నిరసిస్తూ నడికూడలో బస్టాండ్ కూడలి వద్ద కాంగ్రేస్ నాయకులు నిరసన చేపట్టారు. ప్రధాని నరేంద్రమోడీ దేశంలో కాంగ్రేస్ పార్టీని నిర్వీర్యం చేయాలని ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారని,ఆర్థిక వనరుల మీద దెబ్బ కొట్టాలని చూస్తున్నారన్నారు. రాహుల్ గాంధీ పైన ఎన్నో కేసులు పెట్టి వేదించారన్నారు.భారత్ జోడో నామ్ యాత్ర ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం కోసం పరితపిస్తున్న రాహుల్ గాంధీని ప్రజలు ప్రధానిగా చూడాలని అన్నారు.వచ్చే ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ ఇండియా కూటమి గెలిచే అవకాశాలు చాలా ఉన్నాయి దానిని ఏ విదంగానైనా దెబ్బ కొట్టాలని కాంగ్రేస్ పార్టీ ఆర్థిక మూలాలపైన దాడి చేస్తున్నారన్నారు.

# ప్రణాళికాబద్ధంగా ఎన్నికల వ్యూహం





**సమాచార వ్యవస్థను పటిష్టం చేయాలి**

**రానున్న రోజుల్లో బలగాల సంఖ్య పెంపు**

**బందోబస్తుపై సౌత్‌జోన్ డిఐజి సమీక్ష**

క్రైం ఖమ్మం, మార్చి30, ప్రభాతవార్త:- పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్నికల బందోబస్తు శాంతిభద్రతలపై సెంట్రల్‌ఫోర్స్ ఉన్నతాధికారులతో శనివారం సిఐఎస్ఎఫ్ సౌత్‌జోన్ డిప్యూటి ఇన్‌స్పెక్టర్ జనరల్ ఎం.నందన్ సమీక్షించారు. ఖమ్మంపోలీస్ కమీషనరేట్‌కు చేరుకున్న ఆయనకు కమీషనర్ సునీల్‌దత్ పుష్పగుచ్ఛాన్నిఅందజేసి స్వాగతించారు. అనంతరం సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల వ్యూహాన్నిరూపొందించి సమాచారవ్యవస్థను పటిష్టం చేయాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో అనుసరిం చాల్సిన విధి విధానాలు మార్గదర్శకాలను వివరిస్తూ ఇప్పటి వరకు 3కేంద్ర కంపెనీ బలగాలను ఏర్పాటు చేశామని రానున్నరోజుల్లో బలగాల సంఖ్య పెంచుతామని వివరించారు. ప్రణాళిక ప్రకారం పోలీసులు పరస్పరం సమాచారవ్యవస్థను పటిష్టం చేసుకొని ముందుకు వెళ్లాలని తద్వారా ప్రశాంత వాతావరణం కల్పిస్తూ ఎన్నికల బందోబస్తు విజయవంతం చేయాలన్నారు. గత ఎన్నికల సమయంలో నమోదైన కేసు వివరాలు వారి కదలికపై దృష్టి సారించి క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. ఒక వేళ వారి తీరు మారకుంటే వ్యవహరించే వారి పట్ల ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. కమీషనరేట్ పరిధిలో సరిహద్దు ప్రాంతాల్లో ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు క్షుణ్ణంగా పరిశీలించి వివిద మార్గాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల్లో పకడ్బందీ తనిఖీలు చేపట్టాలని పరస్పరం అవగాహన ఆవశ్యకతను వివరించారు. పోలీస్ కమీషనరేట్‌తో భేటి అయిన జనరల్ నందన్ కమీషనర్‌కు పలు సూచనలు సలహాలతో పాటు ఎన్నికల్లో ప్రక్కా ప్రణాళిక పకడ్బందీతో తగిన జాగ్రత్తతో కూడిన మార్గదర్శకాలను వివరించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమాండెంట్ మనోజ్ మౌర్య, డిప్యూటి కమాండెంట్ మాల్కిత్‌సింగ్ పాల్గొన్నారు.



## అనాథ శరణాలయంను సజావుగా నడపండి

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి**

కొత్తగూడెం లీగల్, మార్చి 30 – ప్రభాతవార్త: బూడిదగడ్డ కొత్తగూడెంలో ఉన్న స్నేహలత సంధ్యలత పిల్ల ఆశ్రమాన్ని శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి సందర్శించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి పిల్లలకు అందిస్తున్న కనీస సౌకర్యాల గురించి ఆశ్రమ నిర్వాహకుడు కొమరయ్యను అడిగి తెలుసుకున్నారు. వివిధ కారణాల వల్ల తల్లిదండ్రులను కోల్పోయి, పిల్లల సంరక్షణ కష్టంగా ఉండటం వల్ల వచ్చిన పిల్లలకు సంరక్షణ, విద్య, ఆహారం తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ద వహించాలని అన్నారు. న్యాయమూర్తి అనాథ శరణాలయం ఆవరణ, కిచెన్ రూం, స్టోర్ రూమ్‌నరు పరిశీలించారు. అనాథ శరణాలయంను సజావుగా నిర్వహించాలని సూచించారు. అనంతరం పిల్లలకు అరటిపండ్లు, బిస్కెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పురుసోత్తంరావు, డిప్యూటీ కౌనినసల్ నిరంజన్‌రావు, అసిస్టెంట్ కౌన్సిల్ జ్యోతి విశ్వకర్మ, నాగప్రసవంతి, న్యాయవాది మెండు రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన నాణ్యతా ప్రమాణాల బృందం

చంద్రుగొండ, మార్చి 30 – ప్రభాతవార్త: మండల కేంద్రం చంద్రుగొండలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జాతీయ నాణ్యతా ప్రమాణాల బృందం ఆకస్మికంగా శనివారం తనిఖీ చేశారు. బృందంలోని సభ్యులు నారాయణ, బాలకృష్ణ ఆరోగ్య కేంద్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. వైద్య పరీక్షలు నిర్వహించే లానయబ్‌తో పాటు ఆపరేషన్ గది, మందులు నిల్వ ఉంచే గది పరిశీలించారు. రోగులకు సేవలు అందించే తీరుతెన్నులపై వైద్యులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యమ్రంలో డీఐవో డాక్టర్ బాలాజీ, డాక్టర్ స్పందన, డాక్టర్లు శృతి, వెంకట్ ప్రకాషన, సీహెచ్‌వో నాగభూషనం, సిబ్బంది శోభ, లక్ష్మీ, చంద్రకళ, ఎండీ ఇమాం, పద్మ పాల్గొన్నారు.

## పాపటపల్లి రైల్వేలైన్ ప్రతిపాదన రద్దుపర్చాలి

**జాన్‌పాడు అలైన్‌మెంట్‌కు ప్రత్యామ్నాయం**

**సమగ్ర నివేదిక వస్తే కేంద్రం దృష్టికి**

**రైతులకు నష్టం కలగకుండా చూడాలి**

**రాజ్యసభ సభ్యులు వద్దిరాజు హామీ**



రఘునాథపాలెం, మార్చి30, ప్రభాతవార్త: వ్యవసాయ భూములకు నష్టం జరుగుతున్న తరుణంలో విలువైన సన్నచిన్నకారు రైతులు భూములు కోల్పోతున్న తరుణంలో రైల్వే అలైన్‌మెంట్ ప్రతిపాదన రద్దుపర్చాలని కోరుతూ శనివారం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను ఆశ్రయించారు. రఘునాథపాలెం మండలం పాపటపల్లి నుంచి జాన్‌పాడు వరకు నిర్మించ తలపెట్టిన ఈ అలైన్‌మెంట్ తక్షణమే రద్దుపర్చాల్సిన ఆవశ్యకతను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ మార్గం గుండా డోర్నకల్ గద్వాల్‌ను కలుపుతూ రైల్వేలైన్‌ను మార్పుచేయడానికి ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని కోరారు. మోతే మీదుగా జాన్‌పాడుకు మార్చాలని ఇప్పటి వరకు మోటమర్రి జాన్‌పాడు వరకు డబ్లింగ్ లైన్ మంజూరైన తరుణంలో దానిని ఉపయోగించుకొని రైతులను ఆదుకోవాలని మొరపెట్టుకున్నారు. ప్రతిపాదిత జాన్‌పాడు, పాపటపల్లి రైల్వేలైను బాధిత రైతులంతా పెద్ద ఎత్తున తరలివెళ్లి దీనిని తక్షణమే మార్పులు సవరణలతో పాటు ఎవరికి నష్టం కలగని రీతిలో ఆదుకోవాలని సూచించారు. గత కొంత కాలంగా సర్వే జరుగుతున్నప్పటికి తమకు ఉన్న భూములు కొద్దోగొప్పో ఈ లైన్ వల్ల కొల్పోతున్నామని రద్దుపర్చే వరకు సహకరించాలని రైతులు మొర పెట్టుకున్నారు. రాజకీయాలకు అతీతంగా అఖిల పక్ష రైతులు స్వయంగా ఎంపీ రవిచంద్రను కలిసిన అనంతరం న్యాయం జరుగుతుందని సంతృప్తి వ్యక్తం చేశారు. రైతుల విన్నపాన్ని పరిశీలించిన వద్దిరాజు సమగ్ర నివేదిక వస్తే కేంద్ర దృష్టికి తీసుకెళ్తానని ప్రత్యామ్నమ మార్గాలు సూచిస్తూ తన వంతు కృషి చేస్తానని రైతుల బృందానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు ప్రతినిధులు వల్లూరి పట్టాబి రెడ్డి, సయ్యద్ సాదిక్ అలీ, తోట రామారావు, ముత్యం ఉప్పలరావు, గుర్రం రాము, పండరి రాజు, నల్లపునేని రమణయ్య పాల్గొన్నారు.

## రికవరీ చేసిన మొబైల్ ఫోన్లను అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

**- అత్యధికంగా మొబైల్ ఫోన్లు రికవరీ చేసిన కానిస్టేబుల్‌కు అభినందన**



కొత్తగూడెం క్రైం, మార్చి 30 – ప్రభాతవార్త:



జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి తిరిగి వారికి అందజేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. ఈ ఏడాది జనవరి నుంచి జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొత్తం 1674 ఫిర్యాదులను అందుకోవడం జరిగింది. ఇందులో 964 మొబైల్స్‌ను కనిపెట్టడం జరిగిందని తెలిపారు. కనిపెట్టిన వాటిలో ఇప్పటి వరకు 483 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధజతులకు అప్పగించడం జరిగిందని, మొబైల్ పోగొట్టుకున్న బాధితులు వెంటనే సీఈఆర్ఐ పోర్టల్‌లో ఆన్‌లైన్ ద్వారా అడిగిన అన్ని రకాల వివరాలను ఖచ్చితంగా నమోదు చేసుకుంటే సంబంధిత పోలీస్ స్టేషన్ నుంచి తిరిగి వారి మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి కనిపెట్టడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా తమ మొబైల్ దొంగిలించబడినా, పోగొట్టుకున్నా వెంటనే సీఈఐఆర్ పోర్టల్ ద్వారా తిరిగి వారి మొబైల్ ఫోన్లను పొందవచ్చని అన్నారు. జిల్లాలో కొత్తగూడెం త్రీటౌన్, మణుగూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికంగా ఈ విధమైన మొబైల్ ఫోన్లను కనిపెట్టి బాధితులకు అందజేయడం జరిగిందని అన్నారు. ఫోన్లను కనిపెట్టి బాధితులకు తిరిగి అందజేసే విధంగా కృషి చేసిన కానిస్టేబుల్ ఆఫీసర్ విష్ణువర్ధన్‌ను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ఐటీ సెల్ ఇంచార్జి సీఐ నాగరాజురెడినడ, ఐటీ సెల్ సభ్యులు విజయ్, రాజేష్ పాల్గొన్నారు.

# ఎంపీఓ బూతు పురాణం

**సోషల్ మీడియాలో ఆడియో క్లిప్పింగ్ హల్‌చల్**

**ఎంపిఓ వ్యాఖ్యలపై తాసీల్దార్ ఆగ్రహం**

కరకగూడెం, ప్రభాతవార్త: ఎంపిఓ బూతు పురాణం ఆడియో క్లిప్పింగ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హల్‌చల్ అవుతుంది. ఆయన వాడిన పదజాలాన్ని ఎవరూ రాయలేరు. ఒక వేళ రాద్దామనుకున్నా సాధ్యం కాదు, ఎందుకంటే అంతఘాటుగా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయి. పూర్తి విరాల్లోకి వెళితే కరకగూడెం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపివోగా విధులు నిర్వహిస్తున్న ఎంపివో కుమార్ మంచి అధికారిగా, సౌమ్యుడిగా మండలంలో ఆయనకు పేరుంది. కానీ ప్రస్తుతం విడిదలైన ఆడియో క్లిప్పింగ్ ఆ అభిప్రాయానికి భిన్నంగా ఉంది.

ఒక మండల మ్యాజిస్టేట్ అధికారి అయిన తాసీల్దార్‌ను బండ బూతులు తిట్టిన ఆడియో క్లిప్ ఇప్పుడు సంచలనంగా మారింది. అందుకు ఇదే సాక్ష్యం అంటూ ఫోన్లో ఆడియే క్లిప్‌ను తాసీల్దార్ విడుదల చేశారు. ప్రస్తుతం ఆ ఆడియో మండలంలో హల్‌చల్ చేస్తుంది..